ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రత
ఖమ్మం : గరిష్ఠం 34 । కనిష్ఠం 22 భద్రాద్రి కొత్తగూడెం : గరిష్ఠం 35 । కనిష్ఠం 24
ఖమ్మం 5
బుధవారం, 7 ఫిబ్రవరి 2024



రైతులకు సబ్సిడీపై మినీ ఏసీ వ్యాన్లు

- ఆధునిక పద్ధతులు పాటిస్తే వ్యవసాయం ఎంతో లాభసాటి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వి.వెంకటాయపాలెంలో రైతు కిశోర్ టమాట సాగు పరిశీలన
- అధిక లాభాలు ఆర్జిస్తుండటంపై ప్రశంస





రైతు కిశోర్‌ను అభినందిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తక్కువ పెట్టుబడితో కూరగాయలు, ఆకుకూరలు, పూల తోటలు సాగుచేసి లక్షల ఆదాయాన్ని పొందవచ్చని రఘునాథపాలెం మండలం వీ.వెంకటాయపాలెంకు చెందిన గిరిజన రైతు బానోతు కిశోర్ చాటి చెబుతున్నాడు. తనకున్న 3 ఎకరాల భూమిలో సీజన్ వారీగా పంటలు వేస్తూ వేలల్లో పెట్టుబడి పెట్టి లక్షల్లో లాభాలు గడిస్తున్నాడు. తొలకరి సీజన్‌లో బంతి తోట వేసి బతుకమ్మ పండుగతో ముగించి, ఆ తర్వాత టమాట తోట వేసి మంచి లాభాలు పొందుతున్నాడు.

గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ నేతల ద్వారా కిషోర్ 'వ్యవసాయం' తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం నేరుగా రైతు వ్యవసాయక్షేత్రానికి వెళ్లి టమాట తోట పరిశీలించి కొబ్బరికాయకొట్టి టమాట కోతను ప్రారంభించారు. సాగు, లాభాల తీరు తెలుసుకుని 'శభాష్ కిశోర్...' అంటూ వెన్నుతట్టి అభినందించారు. ఈ సందర్భంగా రైతుతో ముచ్చటించారు. పలు వివరాలు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

'టమాట గిట్టుబాటు అవుతోందా... పంటల సాగులో ఏం మెళకువలు పాటిస్తున్నావు..?' అని మంత్రి అడగ్గా, 'టమాట గిట్టుబాటు అవుతోంది సార్... కేజీకి ప్రస్తుతం రూ.20 ధర వస్తోంది.. 25 కేజీల బాక్స్ అమ్మితే రూ.500 ధర వస్తోంది..' అంటూ వివరించారు. మొత్తం 3 ఎకరాల్లో టమాటా సాగు చేస్తున్నట్టు తెలిపాడు. వానాకాలం సీజన్ జూలై, ఆగస్టులో బంతితోట వేస్తానని, వినాయక చవితికి పూలు వస్తాయని, దసరా బతకమ్మల నాటికి బంతితోట సీజన్ పూర్తవుతుందని తెలిపాడు. గత బంతి సీజన్‌లో రూ.2.20 లక్షల ఆదాయం వస్తే, లక్ష రూపాయల వరకు ఖర్చు అయిందని, లక్షా 20 వేల నికర ఆదాయం వచ్చిందని తెలిపాడు. బంతి సాగు పూర్తయ్యే నాటికే టమాట నారు పెంచుకుని నాటేందుకు సిద్ధంగా ఉంచుతానని రైతు కిశోర్ మంత్రికి వివరించాడు.

ఇటీవల బంతి పూర్తికాగానే టమాట వేశానని, బాగా కాసిందని తెలిపాడు. 'మీరు మా వ్యవసాయ క్షేత్రానికి రావడం నా అదృష్టం.. టమాట కోతను మీ చేతుల మీదుగా ప్రారంభిస్తే ఎంతో సంతోషిస్తాం..' అని రైతు కిషోర్ విన్నవించగా, మంత్రి కొబ్బరికాయ కొట్టి కోతను ప్రారంభించారు. గతేడాది కూడా ఇదే పద్ధతిలో బంతి, టమాట సాగుచేశానని అప్పుడు కేజీకి రూ.8 ధర ఉన్నా, ఖర్చు అధికంగా పెట్టానని, ఖర్చులు పోను లక్ష రూపాయలకు పైగా ఆదాయం వచ్చిందని తెలిపాడు. ఈసారి 3 ఎకరాలకు రూ.80వేలుపెట్టుబడి అయిందని ధర బాగా ఉన్నందున లాభాలు బాగా ఉంటాయని ఆశిస్తున్నానని మంత్రికి తెలిపాడు. పొలానికి బోరు, మోటరు ఉందని నీటి సమస్య లేదని రైతు వివరించాడు.

గతంలో మిర్చి వేసి భారీగా పెట్టుబడి పెట్టినప్పటికీ లాభాలు చూడలేదని ఇప్పుడు బంతి, టమాట ఇతర ఆకుకూరల సాగు రోజువారీగా, సీజన్‌వారీగా ఆదాయం వస్తున్నదని తెలిపాడు. ఏడాదికి మూడుపంటలు సాగుచేయాలన్న లక్ష్యంతో వ్యవసాయం చేస్తున్నానని రైతు వివరించగా అందుకు మంత్రి తుమ్మల అభినందించారు. పత్తి, మిర్చి వంటి పంటలే కాదు కూరగాయలు, ఆకుకూరలు, పామాయిల్ వంటి పంటలు వేసుకోవాలని, రసాయనిక మందులు తక్కువగా వాడి కూరగాయలు పండిస్తే మంచి ధర ఉంటుందని మంత్రి తుమ్మల సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు నిల్వ ఉంచేందుకు ప్రత్యేక సంచులు ఉపయోగించి ప్యాకింగ్ చేసుకోవాలని, అలా నిల్వ ఉంటే డిమాండ్‌ను బట్టి మంచి ధర పొందవచ్చని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరలతో పాటు ఇతర పంటలు మార్కెట్‌కు సరఫరా చేసేలా మినీ ఏసీ వ్యాన్లను రైతులకు సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. తక్కువ పొలంలో కూరగాయలు, బంతిపూల సాగు ద్వారా మంచి లాభాలు చూస్తున్న గిరిజన రైతు కిశోర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.



వైరా ఎమ్మెల్యేపై హైకోర్టులో 'పిల్'

- అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ ఫిర్యాదు
- వైరా నియోజకవర్గ ఈవీఎంలను భద్రపరిచిన అధికారులు

వైరా, ఫిబ్రవరి 6: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌కు తప్పుడు సమాచారంతో అఫిడవిట్‌ను సమర్పించారని ఆరోపిస్తూ వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్(కాంగ్రెస్)పై మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ హైకోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పిల్) వేసినట్లు సమాచారం. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. త్వరలో జరిగే లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల కోసం కలెక్టర్ కార్యాలయంలోని ఈవీఎంలను ఓపెన్ చేసే సమయంలో ఈ పిల్ విషయం బయటకు పొక్కింది. రాందాస్‌నాయక్ తన అఫిడవిట్‌లో తన కుటుంబసభ్యులు, తనకు సంబంధించిన ఆస్తులు, తనపై ఉన్న కేసులు ఇతర వివరాలను తప్పుగా అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్‌కు అందజేశారని, ఈ క్రమంలో ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ మదన్‌లాల్ హైకోర్టులో పిల్ వేసినట్లు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ఉపయోగించిన ఈవీఎంలను లోక్‌సభ ఎన్నికల కోసం అధికారులు ఖాళీ చేయించగా, వైరా నియోజకవర్గంలోని ఈవీఎంలను మాత్రం ఖాళీ చేయకుండా భద్రపరిచారు. రాందాస్ అఫిడవిట్‌పై మదన్‌లాల్ హైకోర్టులో పిల్ వేసిన కారణంగానే వైరా నియోజకవర్గ ఈవీఎంలను ఖాళీ చేయలేదని చెబుతున్నారు.



'చలో నల్లగొండ'కు భారీ జనసమీకరణ చేయాలి

- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- రాజధానిలో జిల్లా ముఖ్య నేతలతో సమావేశం

బీఆర్ఎస్ పార్టీ ఈ నెల 13న చేపట్టిన 'చలో నల్లగొండ' కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి భారీగా జన సమీకరణ చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సూచించారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలతో మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో కేసీఆర్ సమావేశమయ్యారు.

- ఖమ్మం కార్పొరేషన్

7



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న వైరా ఏసీపీ రెహ్మాన్

'బొమ్మా బొరుసు' ముఠా ఆటకట్టు

- వృద్ధ దంపతులను మోసం చేసిన ఘటనలో ఐదుగురి అరెస్టు
- పట్టుబడిన వారిలో తండ్రి, కుమారుడు
- నిందితులు ఏపీలోని పల్నాడు జిల్లావాసులు

వివరాలు: 6లో



ఏ గట్టునుంటారో!?

- లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులపై తేల్చుకోని వామపక్షాలు
- ఇప్పటికే సీట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టిన ప్రధాన పార్టీలు
- అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో కాంగ్రెస్ వైపే సీపీఐ ?
- సీపీఎం నిర్ణయంపై రాజకీయవర్గాల్లో ఆసక్తి

ఖమ్మం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మరో నెల రోజుల్లో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండడంతో ఉమ్మడి జిల్లాలో రాజకీయ పార్టీల పొత్తులు, ఎత్తులపై చర్చలు ప్రారంభమయ్యాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు కూడా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో 'వామపక్షాల దారెటు' అనే అంశంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

రాష్ట్రంలో ఇతర లోక్‌సభ నియోజకవర్గాల సంగతి ఎలా ఉన్నా ఖమ్మం, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో వామపక్షాలకు గణనీయమైన ఓటు బ్యాంకు ఉంది. ఇదే ఇప్పుడు కీలకంగా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ జతకట్టి పోటీచేశాయి. కొత్తగూడెంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ మద్దతుతో విజయం సాధించగా, రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి సీపీఐ కూడా సహకరించింది. రెండు పార్టీల మధ్య పొత్తు కొంత లాభం చేకూర్చింది.

ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్, సీపీఐలు కలిసి ప్రయాణం సాగిస్తాయని ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌కు మద్దతు విషయంపై సీపీఐ ఇప్పటి వరకు అధికారిక ప్రకటన చేయకపోయినా అక్కడక్కడ జరిగే సభలు, సమావేశాల్లో నేతల ప్రసంగాల్లో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తోనే కలిసి ఉంటామన్న మాట వినిపిస్తోంది. అయితే ఈ రెండు పార్టీల మధ్య ఇప్పటి వరకు లోక్‌సభ ఎన్నికలపై ఎలాంటి చర్చలు జరగలేదు. జాతీయ స్థాయిలో మాత్రం కాంగ్రెస్ వామపక్షాలు 'ఇండియా' కూటమితో కలిసి లోక్‌సభ ఎన్నికలకు వెళ్లనున్నాయి.

2014లో ఖమ్మం లోక్‌సభ నుంచి కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ పోటీచేసింది. అప్పటి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.నారాయణ ఇక్కడ మూడోస్థానంలో నిలిచారు. 2009లో మమహబూబాబద్ నుంచి కూడా సీపీఐ, సీపీఎం మద్దతుతో కుంజా శ్రీనివాసరావు పోటీచేసి పరాజయం చెందారు. భద్రాచలం లోక్‌సభగా ఉన్నప్పుడు సీపీఐ అభ్యర్థిగా సోడే రామయ్య టీడీపీ మద్దతుతో విజయం సాధించారు.

ఆ తర్వాత ఉమ్మడి జిల్లా నుంచి లోక్‌సభకు సీపీఐ పోటీచేసినా విజయం సాధించలేదు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే సీపీఐ మద్దతు ప్రకటించే అవకాశం ఉంది. ఇక సీపీఎం విషయానికి వస్తే గతంలో ఒకసారి టీడీపీ మద్దతుతో ఖమ్మం లోక్‌సభ స్థానంలో, కాంగ్రెస్ మద్దతుతో భద్రాచలం స్థానంలో విజయం సాధించింది. అయితే ఆ పార్టీ దెబ్బతిన్న తర్వాత ఎన్నికల్లో పోటీచేయడం మినహా విజయం దరిదాపుల్లోకి రాలేకపోయింది. గత లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి సీపీఎం అభ్యర్థిగా బి.వెంకట్ పోటీచేసి 56,606 ఓట్లు సాధించారు. గతంలో ఖమ్మం లోక్‌సభను సీపీఎం పలుసార్లు గెలిచింది. అయితే పార్టీ బలహీనపడడం, పొత్తులు కుదరకపోవడంతో ఒంటరిగా పోటీచేసి నష్టపోయింది. ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ ఓటుబ్యాంకు కూడా గతంతో పోలిస్తే దెబ్బతిన్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మొదట్లో బీఆర్ఎస్‌తో పొత్తుకు ప్రయత్నించినా అది సాధ్యపడలేదు. ఆ తర్వాత కాంగ్రెస్‌తో కలిసి ప్రయాణించేందుకు ప్రయత్నించినా సీట్ల సర్దుబాటు కాక సీపీఎం ఒంటరిగానే పోటీచేసి నష్టపోయింది.

భద్రాచలంలో సీపీఎంకు పడాల్సిన ఓటుబ్యాంకు దుమ్ముగూడెం మండలంలో బీఆర్ఎస్‌కు పడడంతో అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి చెందాల్సి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం ఓటమితో ఆ పార్టీ కేడర్ కొంత ఆత్మ పరిశీలనలో పడింది. రాష్ట్రస్థాయిలో ఆ పార్టీ సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించింది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో ఎవరితో పొత్తు అనే విషయంపై ఇంకా ఆ పార్టీ ప్రకటన చేయలేదు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఒంటరిగా పోటీచేయడమా...? లేక ఇతరపార్టీలకు మద్దతు ఇవ్వడమా...? అన్నది తేలాల్సి ఉంది. ప్రస్తుతం సీపీఎం నిర్ణయంపై రాజకీయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

నేడు ఇద్దరు మంత్రుల పర్యటన

- లక్ష్మీపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...
- తీర్థాలలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...



ఖమ్మం సంక్షేమ విభాగం/ వైరా ఫిబ్రవరి 6: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హైదరాబాద్ నుంచి ఉదయం 11గంటలకు తన స్వగ్రామమైన వైరా మండలం లక్ష్మీపురం చేరుకుంటారు. అక్కడ మాజీ ఎంపీ, ఉమ్మడి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు, దివంగత మల్లు అనంతరాములు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామని వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి తెలిపారు. ఇక రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ నుంచి ఉదయం 10గంటలకు పాలేరు చేరుకుంటారు. అనంతరం 10.30గంటలకు తీర్థాల వెళ్లి శివరాత్రి ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. తరువాత మధ్యాహ్నం మధ్యాహ్నం ఒంటి గంటకు గుదిమళ్ల ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2గంటలకు మంత్రి ఖమ్మంలోని తన నివాసానికి చేరుకుంటారు.



తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు

- పీఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా

7

మద్యం ప్రియులకు షాక్

- 65 మందికి జరిమాన



ఖమ్మంక్రైం, ఫిబ్రవరి 6: నగరంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన 65 మందికి కోర్టు జరిమానా విధించింది. ఒక్కొక్కరికి రూ.200నుండి వెయ్యివరకు సెకండ్ క్లాస్ స్పెషల్ మెజిస్ట్రేట్ మంగళవారం జరిమాన విధించారని నగర ఏసీపీ హరికృష్ణ తెలిపారు. నగరంలో సిటీ పోలీసు యాక్టు అమల్లో ఉందని, అర్ధరాత్రివరకు అకారణంగా రోడ్లపై తిరుగుతూ న్యూసెన్సు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు రాత్రి 11 గంటల లోపు కచ్చితంగా దుకాణాలు మూసివేయాలని లేకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మార్కెట్‌కు నాలుగు రోజుల సెలవులు

ఖమ్మంమార్కెట్ , ఫిబ్రవరి 6: నగరంలోని ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఈనెల 8 నుంచి 11 వరకు వరుసగా నాలుగు రోజులు సెలవులు ఉన్నట్లు మార్కెట్ సెక్రెటరీ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. గురువారం నాడు 'షాబెమెహరాజ్' పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం సాధారణ సెలవు మంజూరు చేయగా 9వ తేదీ శుక్రవారం అమావాస్య సందర్భంగా, 10న శనివారం వారాంతపు, 11న ఆదివారం పబ్లిక్ హాలీడే సందర్భంగా సెలవులు ఉన్నట్లు తెలిపారు. కాగా వరుసగా సెలవులు ఉన్నందున మిర్చి రైతులు ఇబ్బందులకు గురికావద్దని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు ఈనెల 10న శనివారం మాత్రం మిర్చి కొనుగోళ్ళు ఉంటాయని తెలిపారు. ఈనెల 12 నుంచి అన్ని యార్డులలో క్రయ విక్రయాలు యధావిధిగా ఉంటాయని తెలిపారు. రైతులు సెలవులు విషయాన్ని గ్రహించాలని కోరారు.

పడకేసిన 'పరిశోధన'

- క్షేత్ర నిర్వహణను గాలికి వదిలేసిన ప్రభుత్వం
- శిథిలావస్థలో మెడిసినల్ ప్లాంట్‌లు, భవనాలు
- విద్యుత్ బిల్లులూ చెల్లించలేని దుస్థితి
- ఇదీ అచుతాపురం అటవీ పరిశోధన కేంద్రం పరిస్థితి



అశ్వారావుపేట, ఫిబ్రవరి 6: నూటా పది హెక్టార్ల భూమి.. మెడిసినల్ ప్లాంట్‌లు, విధులు నిర్వహించే ఉద్యోగులు.. పని చేసే కూలీలు.. కొత్తగా ఉత్పత్తయ్యే మొక్కలు.. అరుదైన జాతులను రక్షించే షెడ్ నెట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే అశ్వారావుపేట మండలం అచుతాపురం అటవీ పరిశోధన కేంద్రం ఘనత ఓ పట్టాన ముగియదు. ఇలాంటి పరిశోధన కేంద్రం మరో చోట ఉంటే దాని ప్రభ మరింత వెలిగేదే. ప్రభుత్వాల నిర్లక్ష్యం.. పైసా నిధులు ఇవ్వకపోవడం.. సిబ్బందిని కేటాయించకపోవడం.. పరిశోధనలను ప్రోత్సహించకపోవడంతో నాటి ఘనత, ఉమ్మడి ఏపీకి ఔషధ మొక్కలను ఇచ్చిన చరిత్ర.. కాలగర్భంలో కలిసిపోవడం ప్రారంభమైంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే అటవీ పరిశోధన కేంద్రం పూర్తిగా అటకెక్కింది. కూలిపోయిన షెడ్లు, శిథిలమైన భవనాలు, ఆనవాళ్లు కోల్పోయిన మెడిసినల్ ప్లాంట్ బ్లాక్‌లతో చిట్టడవిలాగా మారింది. రాష్ట్రానికి, దేశానికి పరిశోధనా ఫలాలను అందించాల్సిన ఈ కేంద్రం ఇప్పుడు ఉసూరుమంటోంది. శిథిలమైన పరిశోధన కేంద్రానికి కాపలాగా అన్నట్టు ఒక్క రేంజ్ అధికారి తప్ప ఇతర సిబ్బంది ఎవరూ లేరు. ప్రభుత్వం నుంచి పైసా నిధులు రావడం లేదు. చివరికి శిథిలాలను తొలగించేందుకు కూడా పైసలు లేవు.

నాలుగు దశాబ్దాల క్రితం

నాలుగు దశాబ్దాల క్రితం తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ఉన్న సమయంలో అచుతాపురం వద్ద అటవీ పరిశోధన కేంద్రం ఏర్పాటైంది. దీని కోసం 110 హెక్టార్లను ప్రభుత్వం కేటాయించింది. అప్పట్లో కొత్త రకానికి చెందిన అటవీ మొక్కల పెంపకం, ఉత్పత్తికి పరిశోధనలు ప్రారంభించారు. వందల రకాల మెడిసినల్ ప్లాంట్‌ల బ్లాక్‌లను నిర్మించి, మొక్కలను నాటారు. ఇప్పుడు బ్లాక్‌ల వద్ద ఏర్పాటు చేసిన బోర్డులు, చిన్న చిన్న గోడలు తప్ప ఏమీ కనిపించడం లేదు. మొక్కలకు మందులు కలపడానికి నిర్మించిన షెడ్లు, నీళ్లను నింపే తొట్టెలు, పాడైపోయిన బోర్లు, శిథిలమై కూలడానికి సిద్ధంగా ఉన్న కార్యాలయం భవనం తప్ప అక్కడ ఏమీ లేవు.

రాష్ట్రం మొత్తానికి మొక్కలు

పరిశోధన కేంద్రంలో ఇప్పుడు లక్ష అటవీ రకాల మొక్కలను పెంచే నర్సరీ మాత్రమే కనిపిస్తోంది. ప్రభుత్వం హరితహారం ప్రవేశపెట్టక ముందు ప్రతి ఏటా కొన్ని లక్షల అటవీ రకాల మొక్కలను రాష్ట్రంలోని అటవీ ప్లాంటేషన్‌లకు అందించేది. ఇప్పుడు ప్రతి పంచాయతీలో, మండల కేంద్రాలలో నర్సరీలు ఏర్పాటు చేయడం, ఇతర ప్రాంతాల నుంచి మొక్కలను దిగుమతి చేసుకోవడంపై దృష్టిపెట్టడంతో అప్పటి వరకు ఉన్న పెద్ద నర్సరీ ఇప్పుడు కుంచించుకుపోయింది. ఎనిమిదేళ్ల క్రితం దమ్మపేట మండలం అల్లిపల్లి వద్ద అటవీ మొక్కలు, వివిధ రకాల బ్లాక్‌లను పెంచేందుకు మరో 110 హెక్టార్ల భూమిని ఈ కేంద్రానికి కేటాయించారు.

500 ఎకరాల స్థలం, భవనాలు వృథా

కొత్త రకాల అటవీ మొక్కల జనరేషన్‌పై పరిశోధనలకోసమని అచుతాపురం అటవీ పరిశోధన కేంద్రానికి 500 ఎకరాలు, (220 హెక్టార్లు) భూమిని కేటాయించారు. ఇంత భారీగా కేటాయించిన భూమి ఇప్పుడు వృథాగా ఉంది. నిర్మించిన భవనాలు, షెడ్లు, షెడ్ నెట్లు నామరూపాలు కోల్పోయాయి. వెచ్చించిన రూ.కోట్ల సొమ్ము మట్టిపాలైంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందాల్సిన ఈ అటవీ పరిశోధనా కేంద్రం దాని ప్రాభవం కోల్పోయి, ఇప్పుడు దాని నిర్వహణే భారంగా మారింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఈ పరిశోధన కేంద్రానికి పూర్వవైభవం తీసుకురావాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

పల్లె ఆరోగ్యానికి పటిష్ఠ చర్యలు

- నూతన భవనాలు, మరమ్మతులకు నిధుల కేటాయింపు
- బనిగెళ్లపాడు, వెంకటేశ్వర నగర్ పీహెచ్‌సీలకు రూ.3కోట్లు
- 11 పీహెచ్‌సీల మరమ్మతులకు రూ.2.29 కోట్లు
- 50 ఆరోగ్య ఉప కేంద్ర భవనాలకు రూ.10కోట్లు
- కొనసాగుతున్న పనులు

ఖమ్మం కలెక్టరేట్, ఫిబ్రవరి 6: పల్లె ప్రజలకు వైద్యం మరింత చేరువచేసేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య, ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చడంతోపాటు సొంత భవనాలను నిర్మిస్తోంది. ఇందులో మిడ్లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ)ని నియమించి వైద్యసేవలు అందించనున్నారు. జిల్లాలో రెండు చోట్ల పీహెచ్‌సీలకు భవన నిర్మాణాలు ప్రారంభించగా మొత్తం 50 పీహెచ్‌సీలకు పక్కా భవనాలను నిర్మిస్తున్నారు. వీటితో పాటు 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

ఖమ్మం జిల్లాలో 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు 9 బస్తీ దవాఖానాలు, 127 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. వీటిలో దాదాపు అన్ని పీహెచ్‌సీలకు పక్కా భవనాలు ఉండగా గత ఏడాది 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి బనిగెళ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కా భవానికి రూ 1.56 కోట్లు విడుదలయ్యాయి. దీంతో పూర్తి శిథిలావస్థకు చేరి ఆ పీహెచ్‌సీకి పక్కాభవనం నిర్మాణాన్ని చేపట్టారు. ప్రస్తుతం అది స్లాబ్ పూర్తి చేసుకుని పనులు చివరి దశకు చేరుకున్నాయి. మరో రెండు నెలలో భవనాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనితో పాటు ఖమ్మం నగరంలోని వెంకటేశ్వర నగర్ యూపీహెచ్‌సీకి కూడా ప్రభుత్వం రూ.1.56 కోట్లు విడుదల చేసింది. ప్రస్తుతం ప్రైవేటు భవనంలో అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పీహెచ్‌సీకి పక్కాభవనం మంజూరి అయ్యింది. పాత సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయ భవనాన్ని పడగొట్టి ఆ స్థలంలో భవనాన్ని నిర్మించడానికి వైద్యఆరోగ్యశాఖ సన్నాహాలు చేస్తుంది.

మరమ్మతులకు రూ. 2.29 కోట్లు

జిల్లాలోని 11 పీహెచ్‌సీలకు మరమ్మతు పనులను చేపట్టారు. ప్రస్తుతం ఇవి చివరి దశకు చేరుకున్నాయి. ఏన్కూరు పీహెచ్‌సీకి రూ.25.9లక్షలతో మరమ్మతులు చేపట్టారు. కామేపల్లికి రూ.26.8, చింతకానికి రూ.10.49, బోనకల్‌కు రూ.11.60, లంకాసాగర్ పీహెచ్‌సీకి రూ.24.50, తల్లాడ కు రూ.33.10, వేంసూరుకు రూ.18.20, వైరాకు రూ.26.96, మంచుకొండకు 24.25, కూసుమంచికి 13.50, మార్లూరుపేట పీహెచ్‌సీకి రూ.15.20 లక్షలు చొప్పున విడుదల కాగా పనులు చివరి దశకు వచ్చాయి.

ఆరోగ్య ఉపకేంద్రాలు..

జిల్లాలో 50 ఆరోగ్య ఉపకేంద్రాలకు పక్కాభవనాలు నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున



నూతనంగా నిర్మిస్తున్న బనిగెళ్లపాడు పీహెచ్‌సీ భవనం

కేటాయించారు.దాదాపు అన్ని పూర్తి దశకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు అద్దె భవనాల్లో నడిచిన ఈ ఉపకేంద్రాలకు భవనాలు పూర్తయితే దాదాపు జిల్లాలోని అన్ని కేంద్రాలకు పక్కా భవనాలు సమకూరినట్లు అవుతోంది. ఒకటి రెండు. స్థల సమస్య ఉండటంతో రెండో విడతలో ప్రతిపాదనలు పంపించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పల్లెదవాఖానాలు, ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా ప్రజలకు మరింత వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా.. అక్కడి సిబ్బంది కేటాయింపు, వారితో సక్రమంగా పనిచేయించ గలిగితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతోందని ప్రజలు భావిస్తున్నారు.

మునిసిపల్ అవిశ్వాస నేత ఆస్తులపై దాడులు

- స్థానిక రైతుల తిరుగుబాటుతో వెనుదిరిగిన అధికారులు



అధికారులతో చర్చిస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు

ఇల్లెందురూరల్, ఫిబ్రవరి 6: ఇల్లెందు మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావుపై అవిశ్వాసానికి నాయకత్వం వహించిన మునిసిపల్ కౌన్సిలర్ కొండపల్లి సరిత, ఆమె భర్త కొండపల్లి గణేష్ ఆస్తులపై మంగళవారం రెవెన్యూ, ఫారెస్ట్, పోలీసు అధికారులు దాడులు చేశారు. ఇల్లెందు మండలం రాజీవ్‌నగర్ తండ సమీపంలో కొండపల్లి గణేష్, ఆతడి కుటుంబ సభ్యులు ఫారెస్ట్, రెవెన్యూ భూములను కబ్జా చేశారని, వాటిలో నిర్మించిన ఇళ్లు, కోళ్ల ఫారాలను తొలగించాలని నోటీసులు ఇచ్చి ఎక్స్‌కవేటర్‌తో కూల్చేందుకు ప్రయత్నించగా కొండపల్లి గణేష్ కుటుంబ సభ్యులు, స్థానిక రైతులు, బీఆర్ఎస్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు అడ్డుకోవడంతో అధికారులు వెనుదిరిగారు. ఇల్లెందు తహసీల్దార్ కోట రవికుమార్, ఫారెస్ట్ రేంజర్ గుగులోత్ నాగేశ్వరావు, ఎస్ఐ రవూఫ్ ఆధ్వర్యంలో సుమారు 100మంది పోలీసు, ఫారెస్ట్ బలగాలు రాజీవ్‌నగర్‌తండాకు చేరుకొని ఎక్స్‌కవేటర్‌తో నిర్మాణాలను కూల్చేందుకు ప్రయత్నించగా సమాచారం అందుకున్న స్థానిక రైతులు, బీఆర్ఎస్ మునిసిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమీటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత బానోత్ హరిసింగ్‌నాయక్, కొండపల్లి గణేష్ కుటంబ సభ్యులు అధికారులను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఇల్లెందు మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావుపై పెట్టిన అవిశ్వాస పెట్టిన కౌన్సిలర్లకు నాయకత్వం వహించినందుకే అధికార పార్టీ రాజకీయ కక్ష్యసాధింపు చర్యలకు పూనుకుందని కొండపల్లి గణేష్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ వార్డు కౌన్సిలర్లు ఆరోపించారు. తమ ఆస్తుల జోలికి వస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు. అయితే ఫారెస్ట్ భూముల్లో అక్రమంగా ఇళ్లు, కోళ్ల ఫారాలు నిర్మించారని గతంలోనే నోటీసులు అందించామని, అధికారుల ఆదేశాల మేరకు ఖాళీ చేయించేందుకు వచ్చామని ఫారెస్ట్ రేంజర్ నాగేశ్వరావు తెలిపారు. కొండపల్లి గణేష్ కుటుంబ సభ్యులు మాత్రం సదరు భూమి రెవెన్యూకు చెందిందని, గత 70ఏళ్లుగా వారు సాగు చేస్తున్నట్లు ఆధారాలు చూపుతున్నారని ఆయన వివరించారు. మరోసారి రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేసి ఈ భూమి అక్రమా, సక్రమమా అనేది తెల్చుతామని రేంజర్ నాగేశ్వరావు తెలిపారు.

మొదటి అదనపు జిల్లా కోర్టు పీపీ తొలగింపుపై హైకోర్టు స్టే

ఖమ్మం లీగల్, ఫిబ్రవరి 6: ఖమ్మం ఒకటో అదనపు జిల్లాకోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూర్ కొత్త వెంకటేశ్వర రావును విధులనుంచి తొలగిస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రట రీ ఉత్తర్వులు జారీ చేసినారు. ఈ ఉత్తర్వులను హైకో ర్టులో సవాల్‌చేస్తూ రిట్ పిటీషన్ ఫైల్ చేయగా అట్టి రిట్‌ను హైకోర్టు పరిశీలించి ఆ రిట్‌పైన స్టే ఆర్డర్‌ను జారీ చేసినారు. వెంటనే హైకోర్టు వారు ఉత్తర్వుల మేరకు మళ్లీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

జైలు నుంచి ప్రజాపంథా నాయకుల విడుదల



జైలు వద్ద స్వాగతం నాయకులు

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి 6: మాస్‌లైన్ పార్టీ జాతీయ మహాసభల వాల్ రైటింగ్స్ వివాదంలో జైలుకు వెళ్లిన ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, సీవై పుల్లయ్య, తిమ్మిడి హనుమంతరావు, గడ్డం లక్ష్మయ్య, జీ అశోక్ మంగళవారం బెయిల్‌పై విడుదలైనారు. జిల్లా జైల్ వద్ద ప్రజాపంథా అనుబంధ ప్రజాసంఘాల నాయకులు ఝాన్సీ, ఆజాద్, శ్రీనివాస్, కోల్లేటి నాగేశ్వరరావు, చందు, వెంకటేష్, రాకేష్, శోభ, దేవ్లా, రవీందర్, సునీల్‌లు వెళ్లి స్వాగత పలికారు.

స్విమ్మింగ్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌కు బంగారుపతకం



రాజును అభినందిస్తున్న సీపీ

ఖమ్మంక్రైం, ఫిబ్రవరి 6: ఆక్వా డెవల్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కృష్ణా రివర్ స్విమ్మింగ్ కాంపిటీషన్‌లో ఖమ్మం నగరానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ పిల్లి రాజుకు బంగారుపత కం లభించింది. విజయవాడలో జరిగిన ఈపోటీల్లో దుర్గమ్మ ఘాట్‌నుంచి చివరి వరకు 1.5కి.మీ. 26నిమిషాల్లో పూర్తిచేసి తెలంగాణ పోలీసులో గోను ప్రదర్శించా డు. రన్నింగ్‌తోపా టు ఈత కొట్టే ప్రావీణ్యం ఉన్న రాజును మంగళవారం సీపీ సునీల్‌దత్ తన కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంటీవో శ్రీశైలం పాల్గొన్నారు.

ఒక్కొక్కరుగా బయటకు వస్తున్న రెవెన్యూ బాధితులు

- మట్టి, ఇసుక మాఫియాను వదలని ఉద్యోగులు
- 'ఆంధ్రజ్యోతి' కథనంపై ఉన్నతాధికారుల ఆరా

వేంసూరు, ఫిబ్రవరి 6: వేంసూరు మండల రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగులు చేతివాటం ప్రదర్శిస్తూ ప్రతి పనికి రేట్లు నిర్ణయించి వసూళ్లు చేస్తున్న అంశంపై 'ఆంధ్రజ్యోతి'లో పైసావసూల్ శీర్షికన మంగళవారం కథనం వెలువడటంతో ఇక్కడి పరిస్థితులపై ఉన్నతాధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. మండల కార్యాలయంలో ఉద్యోగులు ముగ్గురు పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో మండల వ్యాప్తంగా మరికొందరు బాధితులు తమ గోడు బయట పెడుతున్నారు. తమ పని అవుతుందనే ఆశతో పెద్ద మొత్తంలో సమర్పించుకున్న బాధితులు పనికాక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉద్యోగులపై ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో మండలంలో ఇసుక, మట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారులను సైతం లక్ష్యంగా చేసుకుని భారీ స్థాయిలో ఒక ఉద్యోగి డబ్బులు వసూలు చేసినట్లు మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత పాస్ పుస్తకం చేతికి ఇవ్వడానికి భారీస్థాయిలో నగదు చెల్లించుకోవాల్సిన



వేంసూరు రెవెన్యూ కార్యాలయం

దుస్థితి నెలకొంది. డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించిన రైతులను రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని బాధిత రైతులు వాపోతున్నారు. ఒక రియల్ ఎస్టేట్ వెంచర్‌లో అనుమతులు లేకుండా మట్టి తోలుతున్నారనే సమాచారంతో వెంచర్‌ను సందర్శించిన ఒక ఉద్యోగి సదరు రియల్ వ్యాపారి వద్ద నుంచి భారీ స్థాయిలో వసూలు చేశారని ప్రచారంలో ఉంది. ఇప్పటికే అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులపై ఫిర్యాదులు చేసేందుకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్న కొందరు ముఖ్యమంత్రి, రాష్ట్ర జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని చెప్పారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపితే అక్రమ వసూళ్ల భాగోతం బయట పడుతుందని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

సర్వీస్ రోడ్ కోసం రైతుల ఆందోళన

- గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి వద్ద ఉద్రిక్తత
- కేఎంవీ కంపెనీ బాధ్యుల హామీ
- ఆందోళన విరమణ

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 6: జాతీయ ప్రయోజనాల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం తమ విలువైన భూములను ప్రభుత్వానికి దారాదత్తం చేశాము. ఆ తర్వాత మా ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తమకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ముందుగానే విన్నవించినప్పటికీ అవేమీ కార్యరూపం దాల్చడం లేదంటూ రైతులు కొందరు మంగళవారం ఆందోళన చేశా రు. గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి వెంట సర్వీస్ రోడ్ కావాలంటూ సత్తుపల్లి మండలంలో సదాశివునిపేట గ్రామం వద్ద కొందరు రైతులు ఆందోళనకు దిగారు.

పలుమార్లు వినతులు

పలువురు ఎన్‌హెచ్ అధికారులు, కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులకు అండర్‌పాస్, సర్వీస్ రోడ్ కావాలంటూ వినతిపత్రాలు అందించాము. అండర్‌పాస్ ఎత్తు పెంచడం కుదరదని చెప్పగా సర్వీస్ రోడ్ నిర్మిస్తామంటూ అధికారులు చెప్పడంతో అప్పట్లో ఆందోళనను విరమించాము. కానీ ప్రస్తుతం వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేసేందుకు రహదారికి ఇరుపక్కలా వేల ఎకరాల భూమి ఉన్న రైతులు ఇబ్బందులు పడు తున్నామని,



ఆందోళన చేస్తున్న రైతులు

నిర్మాణంలోని గ్రీన్ ఫీల్డ్ రహదారికి కనీసం వరిగడ్డి మోపు తెచ్చుకునే పరిస్థితి ఇప్పుడు లేదని వాపోయారు. కాగా కేఎంవీ కంపెనీ ప్రతినిధులు మోహన్, సుబ్రహ్మణ్యంలు అక్కడి చేరుకుని సర్వీస్ రోడ్ నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తాత్కాలికంగా ఆందోళనను విరమించారు. రైతులు ఆందోళన సందర్భం గా వాహనాల రాకపోకలు, నిర్మాణ పనులకు ఉదయం నుంచి ఆటంకం ఏర్పడగా డివిజన్‌లోని పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకోగా కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. హామీ అనంతరం పనులు యధావిధిగా సాగాయి.

రామయ్య సన్నిధిలో శిక్షణ ఐపీఎస్‌లు

భద్రాచలం/దుమ్ముగూడెం ఫిబ్రవరి 6: శిక్షణలో ఉన్న ఐపీఎస్ అధికారులు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామిని మంగళవారం దర్శించుకున్నారు. శివం ఉపాధ్యాయ, అంకిత్‌సన్‌క్వార్, శేషాద్రిని రెడ్డిలకు దేవస్థానం అధికారులు వారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేయగా దేవస్థానం తరపున వారికి శాలువ, స్వామి వారి ప్రసాదంను దేవస్థానం పర్యవేక్షకులు లింగాల సాయిబాబా అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి, వేద పండితులు మల్లూరి రవికుమార్ శర్మ పాల్గొన్నారు.

పర్ణశాల సందర్శన..

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల రామాలయాన్ని కూడా శిక్షణ ఐపీఎస్‌లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కుటీరం ప్రాంతాన్ని తిలకించి స్థల పురాణాన్ని తెలుసుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఐ బొడ్డు అశోక్, ఎస్ఐ పోటు గణేష్, కానిస్టేబుళ్లు రాజేష్, నరేష్, పృథ్వీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



రామాలయంలో ట్రైనీ ఐపీఎస్‌లు

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నేలకొండపల్లి, ఫిబ్రవరి 6: మండల పరిధిలోని పైనంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కుటుంబ కలహాలతో మంగళవారం తెల్లవారుఝామున ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల ప్రకారం పైనంపల్లికి చెందిన కుక్కల ప్రసాద్‌కు (51) భార్యకు కొంత కాలంగా మనస్పర్థలు ఉన్నాయి. ఈనేపథ్యంలో మృతుని భార్య పైనంపల్లిలోనే ఉన్న తల్లి గారింటికి వెళ్లింది. ప్రసాద్ సోమవారం రాత్రి భార్య వద్దకెళ్లి ఇంటికి రావాలని కోరగా 10 రోజులాగాక వస్తానని భార్య చెప్పినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన ప్రసాద్ ఇంటికొచ్చి ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుని బంధువులు నేలకొండపల్లి పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నేలకొండపల్లి సీహెచ్‌సీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ..

దమ్మపేట: పురుగులమందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. ఈఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాలు.. దమ్మపేట పరిది లోని అర్బన్ కాలనికి చెందిన సున్నం మహేష్ (30), మద్యానికి బానిసయ్యాడు. ఈక్రమంలో సోమవారం ఆర్ధరాత్రి ఇంట్లో ఎవరికి చెపకుండ సమీపంలోని పాయిల్ తోటలోకి వెళ్లి మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. ఈవిషయాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు పాల్పడిన మహేష్‌ను వెంటనే అశ్వారావుపేట వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరిశీలించి మృతి చెందిననట్లుగా ధృవీకరించారు. భార్య సున్నం కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ..

దమ్మపేట, ఫిబ్రవరి 6: విషం తాగి మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి జరిగింది. ఈఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మపేట గ్రామానికి చెందిన రావుల సీత (26) అనే మహిళ అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కుప్పాల ప్రసాదు అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి రెండు సంత్సరాలుగా సహజీవనం కొనసాగిస్తున్నాడు. కాగా ఈక్రమంలో ప్రసాదు మరొక మహిళను వివాహం చేసుకునేందు ఏర్పాట్లు చేసుకోగా ఈవిషయం తెలుసుకున్న సీత పిబ్రవరి 1న విషం తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈవిషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సత్తుపల్లి వైద్యశాలకు తరలించి ప్రాథమికచికిత్స నిర్వహించి అనంతరం వైద్యుల సలహామేరకు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహిస్తుండగా సోమవారం రాత్రి మృతిచెందింది. తల్లి నాగమణి దమ్మపేట పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి తెలిపారు.

అడవిలో మృతదేహం లభ్యం

ములకలపల్లి, ఫిబ్రవరి 6: రాచన్నగూడెం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో మంగళవారం మృతదేహాన్ని ఆలస్యంగా గుర్తించారు. ఈఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. అడవి ప్రాంతంలో గర్తుతెలియని మృతదేహం వున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు సంఘట స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహం చాలా వరకు కుళ్లి పోయింది తొలుత గుర్తు తెలియని శవంగా బావించారు. ఈవిషయం పోలీసులు విచారణ జరపగా సాయిరాంపురం గ్రామానికి చెందిన హుస్సేన్‌గా పోలీసులు గుర్తించారు. మృతుని కుమారుని వివరాల ప్రకారం జనవరి 6న హుస్సేన్ ఇంటి నుంచి వెళ్లి పోయాడన్నారు. 5 సంవత్సరాలుగా అనారోగ్యం మానసికంగా బాదపడుతున్నాడని ఈక్రమంలో ఇంటి నుంచి వెళ్ళి పోయాడని తాము వెధికిన ఆచూకి లభ్యం కాలేదన్నారు. పోలీసులు ఇచ్చిన ఆధారాల ప్రకారం తను తండ్రిగా గుర్తించినట్లు కుమారుడు కన్నే సాహెబ్ తెలిపాడు. కుమారుని పిర్యాదు మేరకు ఎస్ఐ రాజమౌళి కేసు నమెదు చేసి విచారణ చేస్తున్నారు.

పాల్వంచ మార్చురీలో గుర్తుతెలియని మృతదేహం

పాల్వంచ, ఫిబ్రవరి 6 : గుర్తు తెలియని మృతదేహాన్ని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్ర పరచిన పాల్వంచ పట్టణ పోలీసులు మృతుడి వివరాలకోసం మంగళవారం అన్వేషణ ప్రారంభించారు. రెండు రోజుల క్రితం పాల్వంచ బస్టాండ్‌లో స్పృహతప్పి పడిపోయిన గుర్తుతెలియని వ్యక్తిని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పట్టణ పోలీసులు అతడిని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ఉదయం మృతిచెందడంతో మృతదేహాన్ని మార్చురీలో భద్ర పరిచారు. అనంతరం మృతదేహం తలూకా ఆనవాళ్ళను మీడియాకు విడుదల చేశారు. మృతుడి వయస్సు సుమారు (35) సంవత్సరాలు ఉంటుందని, బూడిద రంగు నైట్ ఫ్యాంటు, నల్ల చారల షర్టు ధరించి ఉన్నాడని, చాతీపై పుట్టు మచ్చ కలిగి ఉన్నాడని, ఎత్తు 5.7 అడుగులు ఉన్నాడని, చామన చాయ రంగులో ఉంటాడని, తదితర వివరాలను అందిస్తూ మృతుడిని ఎవరైనా గుర్తించినా, పూర్తి వివరాలు తెలిసినా పాల్వంచ పట్టణ ఎస్ఐ బానాల రాముకు సమాచారం అందించాలని కోరారు.

చెల్లని చెక్కు కేసులో 6 నెలల జైలు

ఖమ్మం లీగల్, ఫిబ్రవరి 6: చెల్లని చెక్కు కేసులో ఖమ్మం పట్టణానికి చెందిన ఆవుల మోహన్‌రెడ్డికి ఖమ్మం మొదటి అదనపుశ్రేణి న్యాయస్థాన న్యాయధికారి కాసరగడ్డ దీప 6 నెలలు జైలుశిక్షతోపాటు నిందితుడు ఫిర్యాదికి రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా.. రఘునాథపాలేనికి చెందిన ఫిర్యాది జాలాది కృష్ణ వద్ద నిందితుడు రూ.15 లక్షలను అప్పుగా తీసుకొని అదేరోజు ప్రాంసరీనోటు రాసిఇచ్చాడు. ఫిర్యాది తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 15-4-2014 చెక్కును నింధితుడు ఫిర్యాదికి జారి చేసినాడు. ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమచేయగా నిందితుని బ్యాంక్ ఖాతాను మూసివేయబడటం వల్ల ఆ చెక్కు తిరస్కరణకు గురైనది. ఫిర్యాది తన న్యాయవాది ఆనం చిన్ని రామారావు ద్వారా లీగల్ నోటీసు జారీచేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేసినారు. కేసును విచారించిన న్యాయాధికారి నిందితునిపై నేరం రుజువు కావటంతో పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ఇద్దరు దొంగల అరెస్టు

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 6: ఇద్దరు అంతర రాష్ట్ర దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ షాహీనా తెలిపారు. మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామశివారులో ఎస్ఐ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఏపీ 39 సీజడ్ 5565 ద్విచక్రవాహనంపై యర్రగుంట వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారించారు. వారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పలు దొంగతనాలు చేసినట్టు గుర్తించారు. నింధితులు ఆంధ్రరాష్ట్రంలోని పల్నాడు జిల్లా, నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామానికి చెందిన మన్నేపల్లి పవన్‌కుమార్, సయ్యద్ షరీఫ్ అని తెలిపారు. గతంలో వదిలి వెళ్లిన కారు కోసం వీరిద్దరు వచ్చి పోలీస్‌లకు పట్టుబడ్డారు, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. పోలీస్ సిబ్బంది ఫిర్యాదు మేరకు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

అధిక ధరలు ముద్రించిన ఔషధ కంపెనీపై కేసు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, ఫిబ్రవరి 6: కొత్తగూడెం పట్టణంలోని ఓ మెడికల్ ఏజెన్సీలో తనిఖీలను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఔషధ నియంత్రణ సహాయ సంచాలకులు జి.ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రీస్సీ యువల్యాబ్ 250 అనే యాంటీ ఫంగస్ మందు ధర రూ.19కి బదులుగా రూ.65 ముద్రించినట్లు నిర్ధారించారు. ఔషధ ధరల నియంత్రణ చట్టం 2013 ప్రకారం అధిక ధరలు ముద్రించిన కంపెనీపై కేసు నమోదు చేసినట్లు సహాయ సంచాలకులు తెలిపారు. ప్రతి మెడికల్ షాపులో మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుడు ఖచ్చితంగా నేషనల్ ఫార్మ న్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ నిర్దేశించిన ధరలకే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో భద్రాద్రి జిల్లా ఔషధ నియంత్రన అధికారి సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో ఆరు కిలోల గంజాయి స్వాధీనం

పాల్వంచ, ఫిబ్రవరి 6: పాల్వంచ బస్టాండ్‌లో ఆరు కిలోల గంజాయిని ఎక్సైజ్ అధికారులుస్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు బస్టాండ్‌లో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భద్రాచలం నుంచి కొత్తగూడెం వైపు వెళుతున్న ఆర్‌టీసీ బస్సులో సోదాలు నిర్వహించారు. బస్సు వెనుక సీటు కింద ఓ బ్యాగు కనిపించింది. తెరిచి చూడగా అందులో గంజాయి పాకెట్లు ఉండటంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. కానీ బ్యాగు ఓనర్‌ను గుర్తించలేక పోయారు. బ్యాగులోని గంజాయి ఆరు కిలోలు ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

మహిళలు, చిన్నారుల సంరక్షణే ప్రధాన ధ్యేయం

- భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజ్
- వర్చువల్‌గా భరోసా కేంద్రాలను ప్రారంభించిన డీజీపీ రవిగుప్తా

కొత్తగూడెం, ఫిబ్రవరి 6: మహిళలు, చిన్నారుల సంరక్షణే పోలీసుల ధ్యేయమని భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది జిల్లాల్లో భరోసా కేంద్రాలను డీజీపీ రవిగుప్తా వర్చువల్‌గా ప్రారంభించారు. భద్రాద్రి జిల్లాలో ఎస్పీ రోహిత్‌రాజ్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లైంగిక దాడికి గురైన బాదితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ వచ్చేవరకు, పరిహారం ఇప్పించే వరకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుందన్నారు. అత్యాచార కేసులు, పొక్సో కేసులు, చట్టపరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి, పోలీసులు, న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతోనే భరోసా కేంద్రం పని చేస్తుందన్నారు. వీటితో పాటు భరోసా సెంటర్లలలోని బాధితులకు వివిధ రంగాల్లో నైపుణ్యతను పెంపొందింపజేసి వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అనంతరం సెంటర్‌లో ఏర్పాటు చేసిన లీగల్, మెడికల్, కౌన్సిలింగ్ సెంటర్, స్టేట్మెంట్ రికార్డు రూం, సమావేశ మందిరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, కొత్తగూడెం డీఎస్పీ రహమాన్, ఇన్‌చార్జ్ ఎస్ఐ రమాదేవి, ఏహెచ్‌టీయు ఎస్ఐ శ్రీనివాస్, ఎస్పీ సీఐ నాగరాజు, రాజువర్మ, టూటౌన్ సీఐ రమేష్, ఎస్ఐలు నరేష్, సంతోష్, రవి, పురుషోత్తం, జువేదా, విజయకుమారి, హరోసా టీం సభ్యులు పాల్గొన్నారు.



భరోసా సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజ్

బొమ్మా బొరుసు ముఠా ఆటకట్టు

- వృద్ధ దంపతులను మోసం చేసిన కేసులో ఐదుగురి అరెస్టు
- పట్టుబడినవారిలో తండ్రి, కుమారుడు
- నిందితులు ఏపీలోని పల్నాడు జిల్లావాసులు

వైరా/తల్లాడ, ఫిబ్రవరి 6: తెలుగు రాష్ట్రాల్లో చోరీలు, దోపిడీలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా పట్టుబడింది. ఈ నెల రెండోతేదీన లిఫ్టు ఇస్తామని నమ్మించి వృద్ధ దంపతులను కారులో 'బొమ్మాబొరుసు' ఆట పేరుతో మోసం చేసి నగదు, బంగారు గొలుసుతో పరారైన దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు వైరా ఏసీపీ ఎంఏ రెహ్మాన్ తెలిపారు. వైరా సీఐ ఎన్.సాగర్‌తో కలిసి మంగళవారం సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏసీపీ రెహ్మాన్ మాట్లాడారు.

ఈనెల రెండో తేదీన తల్లాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులైన వాంకుడోతు కేతానాయక్, బాలీని మోసం చేసి బంగారు గొలుసు, నగదు కాజేసిన ఆరుగురు నిందితుల్లో ఐదుగురిని అరెస్టు చేయగా ఒకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఏపీలోని పల్నాడు జిల్లా నాగెండ్ల మండలంలోని పాతులూరు గ్రామానికి చెందిన బండారు ఏడుకొండలు, నాగేశ్వరరావు, అచ్చన్న అలాగే సత్తెనపల్లి గ్రామానికి చెందిన బిట్రా హన్మంతరావు, లావుడ్యా శ్రీవాసరావునాయక్‌ను అరెస్టు చేసి వారి నుంచి జీపు వాహనం, రూ.1.20లక్షల విలువైన మూడుతులాల బంగారు నాంతాడును, మూడు ఆటబిళ్లలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితుల్లో తండ్రి, ఇద్దరు కుమారులుండటం విశేషం. ముఠా నాయకుడు బండారు ఏడుకొండలతో పాటు ఆయన కుమారులు నాగేశ్వరరావు, తిరుపతిరావు కూడా దోపిడీలో భాగస్వాములుగా ఉన్నారు. ప్రస్తుతం తిరుపతిరావు పరారీలో ఉన్నాడు.

విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం చింతకాని మండలంలోని జగన్నాథపురం క్రాస్‌రోడ్డు వద్ద సీఐ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేయగా ఈ ముఠా పట్టుబడింది. ఇప్పటికే ఈ నిందితులపై 2012నుంచి గత ఏడాది సెప్టెంబరు వరకు ఏపీ, తెలంగాణలోని పలు పోలీస్‌స్టేషన్లలో దోపిడీలు, దొంగతనాలకు సంబంధించి కేసులున్నాయి. చివరిగా గత ఏడాది సెప్టెంబరులో ఇంకొల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనానికి సంబంధించి అరెస్టయిన ఈ ముఠా జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత తెలంగాణలో దొంగతనాలు, దోపిడీలకు ప్రణాళిక సిద్ధం చేసుకుంది.

అందులో భాగంగానే సత్తెనపల్లిలోని శ్రీఉమామహేశ్వర ఆటో కన్సల్‌టెన్సీ ద్వారా పైన పేర్కొన్న ఒక సుమోను కొనుగోలు చేశారు. ఏపీలో చోరీలో చేస్తే పోలీసులకు దొరికిపోతున్నామని భావించి తెలంగాణకు వచ్చి ఈ నెల రెండోతేదీన వైరా బస్టాండ్‌కు చేరుకొని వృద్ధ దంపతులను లిఫ్టు ఇస్తామని నమ్మించి దోచుకున్నారు. ఈ దోపిడీ కేసు విచారణకు ఖమ్మం సీపీ సునీల్‌దత్ ఆదేశాలతో వైరా ఏసీపీ ఆధ్వర్యంలో సీఐ సాగర్, తల్లాడ, వైరా ఎస్ఐలు బి.కొండల్‌రావు, మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో మూడు బృందాలను ఏర్పాటుచేసి కేవలం మూడురోజుల్లోనే సీసీ కెమెరాల ఆధారంగా కేసును చేధించారు. నిందితులను అరెస్టు చేసి సొమ్ము రికవరీ చేశారు. నిందితులను మధిర కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసును మూడురోజుల్లోనే చేదించిన వైరా, తల్లాడ ఎస్ఐలు మేడా ప్రసాద్, బి.కొండల్‌రావు, కానిస్టేబుళ్లు బాల్యా, నర్సింహారావు, సందీప్, వెంకటేశ్వర్లు, బిక్షం, గోపాల్‌కు ఏసీపీ ఎం.ఏ.రెహ్మాన్ నగదు రివార్డు అందజేశారు. వారిని ఏసీపీ, సీఐ సాగర్ అభినందించారు.



పోలీసులకు రివార్డు అందజేస్తున్న వైరా ఏసీపీ రెహ్మాన్

ఉచిత విద్యుత్ అమలు మొదలు

- గృహజ్యోతికి శ్రీకారం చుట్టిన విద్యుత్ అధికారులు
- కేటగిరీ-1 మీటర్లకు 15 వరకు రేషన్, ఆధార్ అనుసంధానం
- తాజా స్పాట్ బిల్లింగ్ మీటర్లకు ఈనెల 12వరకు..
- రీడింగ్ ముగిసిన మీటర్లకు 13 నుంచి 15వరకు ప్రత్యేక డ్రైవ్
- సిబ్బందికి అవగాహన కల్పించి, పరిశీలించిన ఎస్ఈ సురేందర్



ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి 6: ఉచిత విద్యుత్ కావాలంటూ ప్రజాపాలనలో దరఖాస్తులు సమర్పించి.. రేషన్ కార్డుతో పాటు ఆధార్ కార్డు, యూనిక్ సర్వీస్ నంబర్లు పొందుపరిచి.. గత ఆర్థిక సంవత్సరం 12 నెలల కాలంలో నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన వారు వచ్చే నెల నుంచి బిల్లు చెల్లించా ల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి అమల్లోకి వచ్చింది. ఈక్రమంలో మంగళవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో గృహలక్ష్మి అమలును పర్యవేక్షిస్తున్నారు. సిబ్బందికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా పథకం అమలు చేస్తున్నామని చెబుతున్నారు.

తొలి రోజు ఇలా...

ఖమ్మం జిల్లాలో విద్యుత్‌శాఖ అధికారులు రెండు రోజులుగా గృహలక్ష్మి అమలుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. తొలి రోజు సిబ్బందికి అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో మీటర్లకు రేషన్, ఆధార్, మొబైల్ అ నుసందానం ప్రారం భించారు. జిల్లా పరిధిలో ఇల్లెందు క్రాస్ రోడ్డు, కిన్నెరసాని సెంటర్-1, కిన్నెరసాని సెంటర్-2, కొత్తలింగాల, కూసుమంచి, వైరా, మధిర, తల్లాడ, సత్తుపల్లిలో ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ రెవె న్యూ వసూలు కార్యాలయాలున్నాయి. వీటి పరిధిలోని వినియోగదారుల మీ టర్లకు సంబంధించిన రీడింగ్‌ను స్పాట్ బిల్లర్ల నమోదు చేస్తున్నారు. గృహజ్యోతి పథకంలో లబ్ధిదారులను గుర్తించేందుకు కేటగిరీ-1లోని 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగించిన మీటర్లకు రేషన్ కార్డు, ఆధార్ నెంబర్‌లను అనుసంధానం చేసే విషయంపై మంగళవారం ఆయా ఈఆర్వో కార్యాలయాల్లో అవగాహన కల్పించారు. తర్వాత స్పాట్ బిల్లర్ల నుంచి జేఎల్‌ఎంలు, ఏఎల్‌ఎంలు, లైన్‌మ్యాన్‌లు, లైన్ ఇన్స్‌పెక్టర్లు, ఏఈలు, ఏడీల వరకు విద్యుత్ మీటర్లకు రేషన్, ఆధార్ నెంబర్‌లను అనుసంధానంపై లక్ష్యాలు విధించారు. తొలి రోజు గృహజ్యోతి కార్యక్రమాన్ని ఖమ్మంలో ఎస్ఈ సురేంద్రమోహన్ పర్యవేక్షించారు.



మీటర్ నెంబర్‌కు ఆధార్,రేషన్‌కార్డు అనుసంధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ఎస్ఈ సురేందర్

> **అద్దె ఇంట్లో ఉన్న వాళ్లూ అర్హులే**
> **సురేందర్, ఎస్ఈ ఖమ్మం**
>
> 200 యూనిట్లు వినియోగిస్తు అద్దే నివాసాల్లో ఉన్న వారు కూడా అర్హులే. ఇంట్లో కిరాయికి ఉంటున్న వారి రేషన్‌కార్డు, ఆధార్, మొబైల్ నెంబర్లు ఇవ్వటం వల్ల ఇంటి యజమాని ఇంటి హక్కులపై ఎటువంటి ప్రభావం ఉండదు. తక్కువ విద్యుత్ వినియోగించి, అద్దె ఇంట్లో ఉండేవారు దరఖాస్తులు చేసుకొవచ్చు. తొలిరోజు 40 వేల విద్యుత్ మీటర్లకు ఆధార్, రేషన్, మొబైల్ నంబరు అనుసంధానం చేశాం. 6 నుంచి 15వ తేదీ వరకు ఇప్పటికే గుర్తించిన 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియో గించిన వినియోగదారుల మీటర్లకు రేషన్, ఆధార్, మొబైల్ నెంబర్లను లింక్ చేసే ప్రక్రియ పూర్తి చేస్తాం.

వినియోగదారులు ఇలా..

జిల్లాలో 45 ఉపకేంద్రాల ద్వారా విద్యుత్ పంపిణీ జరుగుతుంది. డిసెం బరు నుంచి జనవరి వరకు 200 యూనిట్లు లోపుగా విద్యుత్ వినియో గించిన వినియోగదారుల జాబితాలను జిల్లా అధికారులు నమోదు చేశారు. 0 నుంచి 50 యూనిట్లు వాడిన వారు 2,14,716, 51 నుంచి 100 యూనిట్లు వాడిన వినియోగదారులు 1,26,973 మంది, 101 నుంచి 150 యూనిట్లు వాడిని వినియోగదారులు 5,2,098 మంది, 151 నుంచి 200 యూనిట్లు వాడిన వినియోగదారులు 21,020 మంది ఉన్నారు. మొత్తం 200యూనిట్లు లోపు 4,14,807 మంది వినియోగదారులు విద్యుత్ వినియోగించారు. కేటగిరీ-1 లో వీరిని గుర్తించే ప్రక్రియ అధికారులు ప్రారంభించారు.

ఈనెల 15 లోపుగా..

గృహజ్యోతి పథకానికి ప్రజాపాలనలో దరఖాస్తులు చేసిన వారి ఆధార్, రేషన్‌కార్డు, మొబైల్ నెంబర్లను ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులకు పం పింది. ప్రజాపాలన గ్రామ సభలో వచ్చిన దరఖాస్తుదారుల ఇళ్లకు విద్యుత్ సిబ్బంది వెళ్లి వారి మీటర్లకు ప్రజాపాలనలో వచ్చిన ఆధార్, రేషన్, మొబైల్ నెంబర్లను పరిశీలిస్తారు. ఏదైనా తప్పులు ఉంటే వాటిని అక్కడే సరిచేసి మీ టరుకు ఆధార్, రేషన్, మొబైల్ నెంబర్లను అనుసంధానం చేస్తారు. ప్రజా పాలన సభలో దరఖాస్తులు చేయకుండా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న వారి నివాసాలకు విద్యుత్ సిబ్బంది వెళ్తారు. రేషన్‌కార్డు, ఆధార్, మొబైల్ నెంబర్‌లను స్పాట్ బిల్లింగ్‌తో పాటుగా అనుసంధానం చేస్తారు. మంగళవారం నుంచి జరిగే స్పాట్ బిల్లింగ్‌తో పాటుగా మీటరుకు అనుసంధాన ప్రక్రియ 12 వరకు పూర్తి చేస్తారు. ఈనెలలో ఇప్పటికే జి ల్లాలో 1,35,600 మీటర్లకు స్పాట్ బిల్లింగ్ పూర్తి జరిగింది. ఆయా మీటర్లకు మాత్రం ఈనెల 13, 14, 15 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. ఇక విద్యుత్ మీటర్‌కు వినియోగదారుల వివరాలను అనుసంధానంపై తొలి రోజు జిల్లా విద్యుత్‌శాఖ అధికారి సురేందర్, డీఈ రామారావు, ఎస్ఏవో శ్రీధర్ ఈఆర్వోల కార్యాలయాల్లో స్పాట్ బిల్లర్లకు అవగాహన కల్పించారు.

పోలీసులు శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలి: ఎస్పీ



సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ

కొత్తగూడెం, ఫిబ్రవరి 6: పోలీసులు శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని ఎస్పీ రోహిత్ రాజ్ పిలుపునిచ్చారు. హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో 15 రోజుల పాటు సాగిన ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు పరేడ్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆర్మ్‌డ్ సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజ్ మాట్లాడుతూ పోలీస్‌శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. బాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని అన్నారు. పరేడ్‌ను చూస్తే తన శిక్షణాకాలం గుర్తుకు వస్తుందని అన్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. డీ-మొబిలైజేషన్ పరేడ్‌ను ఘనంగా నిర్వహించిన అధికారులను అభినందించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, ఎస్బీ సీఐ నాగరాజు, అడ్మిన్ ఆర్ఐ రవి, హోంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు పాల్గొన్నారు.

నేడు ఖమ్మానికి తమ్మినేని

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి 6: ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఏఐజీ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఖమ్మం జిల్లా సీపీఎం కార్యాలయానికి చేరుకుంటారు. ఉదయం 10గంటలకు సుందరయ్య భవన్‌లో నిర్వహించే పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడతారు. వివరాలను ఇంచార్జీ జిల్లా కార్యదర్శి యర్రా శ్రీకాంత్ తెలిపారు.

ఇరు జిల్లాల ఆస్పత్రులకు నర్సింగ్ అధికారుల కేటాయింపు

ఖమ్మం కలెక్టరేట్/ కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, ఫిబ్రవరి 6: స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి సోమ, మంగళవారం హైదరాబాద్‌లో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో ఖమ్మం జిల్లా జనరల్ ఆస్పత్రికి 203 మంది, . కొత్తగూడెం సర్వజన ఆస్ప త్రికి 28 మంది నర్సింగ్ అధికారులను కేటాయించారు. విడతలవారీగా మిగతావారు విధుల్లో చేరతారని అధికారులు తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి 325 మంది, కొత్తగూడెం జిల్లా 240 మంది ఎంపికవ్వగా వారందరికీ కౌన్సిలింగ్ నిర్వహిం చారు. కౌన్సిలింగ్‌లో ఖమ్మం ఆస్పత్రికి, కేటాయిస్తూ పోస్టింగులను కల్పిం చారు. వారంతా నియామకపు ఉత్తర్వులతో మంగళవా రం జిల్లా ఆస్పత్రిలో రిపోర్ట్ చేశారు. తొలిరోజున ఖ మ్మంలో 65 మంది, కొత్తగూడెంలో 28 మంది స్టాఫ్ న ర్సులు రిపోర్ట్ చేశారు. ఉత్తర్వుల్లోనే 15రోజుల్లో రిపోర్టు చేసి విధుల్లో చేరాలంటూ ఆదేశాలు ఉండడంతో బుధ, గురువారం లోగా మిగతా వారు చేరే అవకాశం ఉఉంది. దీంతో ఇప్పటి వరకు ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సుల పోస్టులన్నీ భర్తీ అయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

కరకగూడెం, ఫిబ్రవరి 6: వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని ఏడుళ్ళ బయ్యారం రేంజర్ తేజశ్విని హెచ్చరించారు. మంగళవారం అంగారుగూడెం, నీలాద్రిపేట, రేగళ్ళ, లిమ్మగూడెం, అశ్వాపురంపాడు వలస ఆదివాసీ గ్రామాలలో అటవీ శాఖ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొత్తికోయల నుంచి 20 బాణాలు, ఉచ్చులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జంతువులను కాపాడుకునే బా ధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. అడవులలో అగ్గి మంటలు వంటివి పెట్టొదన్నారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు చికమారి శ్రీను, గోవింద్, వెంకటేశ్వర్లు, బీట్ ఆఫీసర్లు అశోక్ పాల్గొన్నారు.

తుమ్మలను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్

ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి6: డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు మంగళవారం ఖమ్మంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. తన గెలుపునకు కృషిచేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావును ఘనంగా సన్మా నించారు.



శ్రీనివాసరావును సన్మానిస్తున్న తుమ్మల

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

- జలాశయాల్లో నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాలి
- పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా
- పాలేరు, జీళ్లచెరువుల్లో భగీరథ ప్రాజెక్టు పరిశీలన



పాలేరు భగీరథ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్, పక్కన కలెక్టర్ గౌతమ్

కూసుమంచి, ఫిబ్రవరి 6: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా తెలిపారు. అందుకనుగుణంగానే జలాశయాలను సాగర్ జలాలతో నింపుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు ఇన్‌టెక్‌వెల్, కూసుమంచి, జీళ్లచెరువు గ్రామాల్లో భగీరథ ప్రజెక్టులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఖమ్మం కలెక్టర్ గౌతమ్, ఈఎన్‌సీ కృపాకర్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ మిషన్ భగీరథ ప్రాజెక్టు ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో సీఈలు శ్రీనివాస్, చెన్నారెడ్డి, సతీష్, లలిత తదితరులతో కలిసి ప్రాజెక్టులను సందర్శించారు. ల్యాబుల్లో నీటి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశం వేసవిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని ఆదేశించారన్నారు. ఈ క్రమంలో జలాశయాలను ముందస్తుగా సాగర్ జలాలతో నింపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నీటిని తాగునీటి అవసరాలకే తప్ప ఇతరత్రా ఉపయోగించే ప్రసక్తే లేదన్నారు. సాగునీటికి సాగర్ జలాలు వాడొద్దని తెలిపారు. పాలేరు జలాశయానికి బయ్యన్నసాగర్ నుంచి కూడా నీటిమళ్లింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అధికారయంత్రాగం గ్రామాల్లో పర్యటిస్తూ తాగునీటికి ఇబ్బందులు రా కుం డా చూడాలని ఆదేశించారు. వచ్చే జూన్ వరకు నీ టినిల్వలు తగ్గకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఆయన వెంట ఖమ్మం, వరంగల్ ఎస్ఈలు సదాశివశివకుమార్, రాములు, ఖమ్మ జడ్పీ సీఈవో అ ప్పారావు, డీఆర్‌డీవో విద్యాచందన, ఈఈలు వా ణిశ్రీ, పుష్పలత, సురేందర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, వంశీ, అరుణ్ కుమార్, డీఈ మురళీకృష్ణ పాల్గొన్నారు.

కళను బతికించినప్పుడే సమాజం వర్ధిల్లుతుంది

- భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి, తాళ్లూరి ట్రస్టు చైర్మన్ పంచాక్షరయ్య
- ఘనంగా ముగిసిన భద్రాద్రి కళాభారతి నాటకోత్సవాలు

భద్రాచలం, ఫిబ్రవరి 6: కళను బతికించినప్పుడు, కళాకారులను ప్రోత్సహించినప్పుడే సమాజం వర్ధిల్లుతుందని భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి, తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య అన్నారు. భద్రాచలంలో మూడు రోజులుగా భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాద్రి నాటకోత్సవ సాంస్కృతిక సంబరాలు మంగళవారంతో ముగిసాయి. ముగింపు సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 22 ఏళ్లుగా నిరాటంకంగా నాటకోత్సవ సాంస్కృతిక సంబరాలను నిర్వాహకులు దాతల సహకారంతో నిర్వహిస్తున్నారన్నారు. భవిష్యత్తులో సైతం భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో ఇదే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జీ తెలుగు సరిగమ ఫేమ్ పార్వతి, ప్రముఖ జానపద గాయకుడు శంకర్‌బాబు, పాల్వంచ కళాపరిషత్ వ్యవస్థాపకుడు వేముల కొండలరావులకు నిర్వాహకులు ఆత్మీయ సత్కారం చేశారు. అలాగే ప్రముఖ మిమిక్రీ కళాకారుడు రమేష్ చేసిన మిమిక్రీ ఆహూతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కళాభారతి అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్, కార్యదర్శి అల్లం నాగేశ్వరరావు, వి.నరసింహారావు, తిప్పన సిద్ధులు, చావా లక్ష్మీనారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు వెంకటరెడ్డి, ఎస్కే అజీమ్, పోతుల రమేష్, వాసు, బీవీఆర్ సింగ్ పాల్గొన్నారు.

ప్రేక్షకులను ఆలోచింపజేసిన నాన్నా.. నేనొచ్చేస్తా

అమృతలహరి థియేటర్ ఆర్ట్స్ గుంటూరు వారిచే ప్రదర్శించిన నాన్నా నేనొచ్చేస్తా నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసిందింది. సంసారం అంటే దిద్దుబాటు అనే సూత్రం ఆధారంగా నాటిక సాగుతుంది. సుధ, ఆమె భర్త శ్రీరామ్, తల్లిదండ్రులు రాఘవ, సావిత్రిల మధ్య జరిగిన సంఘర్షణ ప్రేక్షకులను ఆకట్టుకుంది.



పార్వతిని సన్మానిస్తున్న పంచాక్షరయ్య, తదితరులు

ఆయిల్‌పామ్ రైతుల సమస్యలు పరిష్కరించండి

- ప్రధాని మోదీకి ఎంపీ నామా లేఖ



ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 6: దేశీయంగా ఆయిల్‌పామ్ రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు మంగళవారం ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఆయిల్‌పామ్ మద్దతు ధర సవరించి, లాభదాయకమైన ధరతో వారిని ఆదుకోవాలని లేఖలో కోరారు. ఆయిల్‌పామ్ రైతులను ఆదుకునేందుకు క్రూడ్ పామ్‌ఆయిల్‌పై దిగుమతి సుంకాలను పెంచాలని ఎంపీ నామా కోరారు. అందువల్ల దేశీయ ఆయిల్‌పామ్ రైతుల పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. గతంలో 49శాతం ఉన్న దిగుమతి సుంకం ఊహించని విధంగా 2022లో సున్నాకు తగ్గించరన్నారు. దీంతో దేశీయ ఆయిల్‌పామ్ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. సీపీవో ధరను టన్నుకు రూ.1.20లక్షలుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారని పేర్కొన్నారు. 2022 మేలో ఫ్రెష్‌ఫ్రూట్ బంచ్ (ఎఫ్ఎఫ్‌బీ) ధర టన్నుకు రూ.23,635 ఉండగా 2023 అక్టోబర్ నాటికి రూ.12,100కు పడిపోయిందన్నారు. ఫలితంగా సీపీవో ధరలు టన్నుకు రూ.1,45లక్షలు నుంచి రూ.74,500కు పడిపోయాయన్నారు. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఎంపీ నామా కోరారు.



ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న కేసీఆర్

'చలో నల్లగొండ'కు భారీ జనసమీకణ చేయాలి

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 6: బీఆర్ఎస్ పార్టీ ఈ నెల 13న చేపట్టిన 'చలో నల్లగొండ' కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి భారీగా జన సమీకరణ చేయాలని ఆ పార్టీ అధినేత కేసీఆర్ సూచించారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలతో మంగళవారం హైదరాబాద్‌లో మాజీ సీఎం కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టి, కృష్ణా జలాల్లో హక్కులను కాపాడేందుకు ఎంతవరకైనా పోరాటం చేయాల్సిందేనన్నారు. తెలంగాణ ఉద్యమంలో సాగు నీరు, తాగునీటి హక్కుల కోసం పోరాడడమే కాకుండా 'మా నీళ్లు మాకే' అనే ప్రజా నినాదాన్ని నిజం చేసి చూయించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేన్నారు. గత పదేళ్లలో 'కేఆర్ఎంబీ' పేరుతో కృష్ణానదీ ప్రాజెక్టులపై తెలంగాణ హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసిన ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయంతో భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టలమీదికి కూడా వెళ్లలేని పరిస్థితి దాపురించిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా నదిపై ప్రాజెక్టుల్లో హక్కుల పరిరక్షణకు ఈ నెల 13 చేపట్టిన 'చలో నల్లగొండ' ఆందోళన కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి భారీ సంఖ్యలో జనసమీకరణ చేయాలని కేసీఆర్ సూచించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జడ్పీచైర్మన్ లింగాల కమలరాజు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ తదితరులు పాల్గొన్నారు.



లాంగ్ జంప్‌లో పోటీ పడుతున్న విద్యార్థినులు

వ్యవసాయ కళాశాలలో ఉత్సాహంగా క్రీడా పోటీలు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 6: అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాయి క్రీడా పోటీలు మంగళవారం రసవత్తరంగా సాగాయి. నాలుగురోజుల పాటు జరిగే అంతర కళాశాల క్రీడల్లో బాగంగ మంగళవారం జరిగిన పోటీలలో టెన్నికాయిట్ పోటీలో సిరిసిల్ల జట్టు మీద అశ్వారావుపేట జట్టు గెలిచింది. డిస్కస్ త్రో, జావలీన్ త్రో, 200మీ. పరుగు పందాలు, బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో అశ్వారావుపేట విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఫుట్‌బాల్‌లో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు గెలుపొందారు. వాలీబాల్‌లో సంగారెడ్డి జట్టు మీద రాజేంద్రనగర్ విద్యార్థులు గెలిచారు.

ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించాలి

ఖమ్మం కలెక్టరేట్/ కొత్తగూడెం ఫిబ్రవరి 6: ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించాలని ఖమ్మం జిల్లా ఎలక్టోరల్‌రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారి బి. బాలమాయాదేవి అన్నారు. మంగళవారం ఇరు జిల్లాల కలెక్టరేట్‌ల లోని కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగానియోజకవర్గాలలోని ఫైళ్లను పరిశీలి ంచారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవ ర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, కొత్తగూడెంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ రాంబాబు, కొత్తగూడెం ఆర్డీవో శిరీష, ప్రత్యేక ఉప కలెక్టర్ కాశయ్య, తహసీల్దార్ దారా ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలతో ఒత్తిడి నుంచి ఉపశమనం

- హెవీవాటర్‌ప్లాంట్ జీఎం జగ్గారావు
- ఘనంగా అణుశక్తి క్రీడాసాంస్కృతిక పోటీల ప్రారంభం



క్రీడా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జీఎం జగ్గారావు

అశ్వాపురం ఫిబ్రవరి 6: "స్నేహ బంధాలకు వారధిగా సాంస్కృతిక సంబురాలు నిలుస్తాయి. వివిధ యూనిట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు పని ఒత్తిడి నుంచి క్రీడాసాంస్కృతిక పోటీలు ఉపశమనం కలిగిస్తా యని' మణుగూరు హెవీవాటర్ ప్లాంట్ జీఎం ఎస్.జగ్గారావు అన్నారు. అశ్వాపురం గౌతమీనగర్ కాలనీలో జరుగుతున్న 38వ జాతీయ అణుశక్తి క్రీడా,సాంస్కృతిక పోటీలను మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి, ఉద్యోగుల భద్రతలో మణుగూరు హెవీవాటర్ ప్లాంట్ దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని యూనిట్ల నుంచి కళాకారులు ఒకే వేదికపైకి రావటం సంతోషకరమన్నారు. పోటీలు ఈనెల 10వరకు కొనసాగనున్నాయి. ప్రారంభ కార్యక్రమంలో డీజీఎం హెచ్‌కె.శర్మ, సీఏవో వేణు, ఐఆర్‌వో లత, డీవోఎం వాగ్మేడే పాల్గొన్నారు.



కళాకారులతో జీఎం, హెవీవాటర్‌ప్లాంట్ ఉద్యోగులు

పాలేరుకు నిలిచిన సాగర్ జలాలు



పాలేరు జలాశయం

కూసుమంచి, ఫిబ్రవరి 6: పాలేరు జలాశయానికి పూర్తిస్థాయిలో ఇన్‌ఫ్లో పడిపోయింది. సాగర్ డ్యామ్ నుంచి 3,800 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నప్పటికీ రెండురోజులుగా.. ఎగువన ఉన్న నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఎడమకాల్వ పరిధిలో రైతులు అన్ని తూములు, గేట్ల ద్వారా నీటిని వదులుకుంటుండటంతో పాలేరు జలాశయానికి సాగర్ జలాల రాక తగ్గిపోయింది. మంగళవారం సాయంత్రం కేవలం 400 క్యూసెక్కులనీరు మాత్రమే వస్తుంది. దీంతో పాలేరు జలాశయంలో నీటిమట్టం పెరగడం నిలిచిపోయింది. ప్రస్తుతం 23 అడుగుల నీటిమట్టానికి గానూ 16.8 అడుగులకు మాత్రమే చేరింది. ఖమ్మంతో పాటు మహబూబాబాద్, సూర్యాపేట, వరంగల్ జిల్లాలో తాగు నీటి అవసరాల నిమిత్తం ప్రభుత్వం 1.5 టీఎంసీల నీరు కేటాయించి సాగర్ డ్యామ్ నుంచి విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ప్రస్తుతానికి 0.7 టీఎంసీలు మాత్రమే సాగర్ జలాలు చేరినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా సాగర్ డ్యామ్ నుంచి ఇంకా ఎన్ని రోజులు నీరు విడుదల చేస్తారు..? పాలేరు జలాశయాన్ని పూర్తిస్థాయిలో నీటిని నింపుతారా? లేదా తెలియాల్సి ఉంది. ఒకవేళ పాలేరును పూర్తిస్థాయిలో నింపని పక్షంలో భవిష్యత్తులో మళ్లీ నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.

తీర్థాలలో శివరాత్రి వేలం పాటలు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 6: తీర్థాల సంగమేశ్వర ఆలయంలో నిర్వహించనున్న శివరాత్రి జాతరకు సంబంధించి ఆలయ ప్రాంగణంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు. కొబ్బరికాయలు, పూజాసామగ్రి, లడ్డూ, పులిహోర ప్రసాదం, మరమరాలు, కొబ్బరిచిప్పలు పోగు చేయడం, రంగులరాట్నం మొత్తం వేలంపాట ద్వారా రూ.17,93,000లు వచ్చినట్లు ఆలయ ఈవో శేషయ్య తెలిపారు. వేలంపాట ద్వారా గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.4,21,000 ఎక్కువ ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో దేవదా యశాఖ సూపరింటెండెంట్ గౌరీశంకర్, ఎంపీటీసీ వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బోడా వెంకన్న పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 6: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. పొన్నేకల్‌లోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ రూంల ఏర్పాట్లు గురించి అధికారులకు సూచనలు చేశారు. భద్రతా పరంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీబ్ల్యూవో సుమ, తహసీ ల్దార్ రామకృష్ణ, ఆర్అండ్‌బీ ఏఈ విశ్వనాథ్, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సార్వత్రికసమ్మెను జయప్రదం చేయండి

ఎర్రుపాలెం ఫిబ్రవరి 6: ఈ నెల 16వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, నగుర్తి సంజీవరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, గామాసు జోగయ్య, రామిశెట్టి సురేష్, నాగులవంచ వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: జిల్లా బందును జయప్రదం చేయాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో మాట్లాడారు. వీరభద్రం, సీతారాములు, సంగయ్య, బాబు, రమేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి: డీవైఎఫ్ఐ

ఖమ్మంరూరల్, ఫిబ్రవరి6: రాష్ట్రంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో మంగళవారం డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వాలు చేసిన మాదిరిగానే ఈ ప్రభుత్వం తప్పులు చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ మండలాధ్యక్ష, కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ, పొన్నం మురళి, నాయకులు వెంకటేశ్వర్లు, తోట నరేష్, వట్టికోటి నరేష్, పాషా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండలో భూ సర్వే

ముదిగొండ,ఫిబ్రవరి6: ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో భూమిని జిల్లా అధికారులు సర్వే నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతంలోని 179, 147, 178వ సర్వేనెంబర్‌లోగల భూమిని సర్వే చేయాలని ఏడీ సర్వేకు విన్నవించారు. వాళ్ల విజ్ఞప్తి మేరకు జిల్లా సర్వే అధికారులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, హావుడ్, ఆర్ఐ వహీదా సర్వే నిర్వహించారు.

కల్లూరు పోలీస్ స్టేషన్ ఫేస్‌బుక్ నెంబర్ హ్యాక్

కల్లూరు, ఫిబ్రవరి6: కల్లూరులోని పోలీసుస్టేషన్ ఫేస్‌బుక్ ఖాతాను మంగళవారం కొందరు హ్యాక్ చేశారు. విషయాన్ని స్థానిక పోలీసులు గుర్తించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 2021నుంచి పోలీసు స్టేషన్ ఫేస్‌బుక్ ఖాతా నెంబర్‌లో ఎలాంటి పోస్టు లేదని తెలిసింది. గతంలో పోలీసు శాఖలోగల ఒక ఉన్నత అధికారి ఫేస్‌బుక్ ఖాతా నెంబరు కూడా హ్యాక్‌కు గురియైన విషయం తెలిసిందే.

గురుకుల పాఠశాలను సందర్శించిన డీఈవో

ఏన్కూరు, ఫిబ్రవరి6: జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ మంగళవారం గురుకుల పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు, డార్మెటరీ, భోజనశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరెడ్డి సమస్యలను డీఈవోకు వివరించారు. విద్యార్థులకు సరిపడని తరగతి గదులులేవని, పాఠశాల నుంచి స్త్రీశక్తిభవనం, ఉపాధిహామీ సిబ్బంది నిత్యం వెళ్లటం కారణంగా విద్యార్థులకు రక్షణ కరువైందన్నారు. డార్మెంటరీ, భోజనశాల, తరగతిగదులు, ఉపాధ్యాయులుండేందుకు క్వార్టర్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని వివరించారు. పాఠశాల సమస్యలపై కలెక్టర్‌కు నివేదిక అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీవార్డెన్ వేమురాజు, ఏటీపీ స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూనంనేని కలిసిన కామేపల్లి సీపీఐ నాయకులు

కామేపల్లి, ఫిబ్రవరి6: కొతగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కామేపల్లి మండల సీపీఐ నాయకులు కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండల అధ్యక్షుడు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల క్రిష్ణ, ఏపూరి లతాదేవి, పుచ్చకాయల కోటయ్య, పుచ్చకాయల చిన్నవెంకటేశ్వర్లు, వంకాయలపాటి ప్రసాద్, పుచ్చకాయల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాటి రూ.500 బహుమతి ఇప్పటికీ గుర్తింది సార్!

- మంత్రి తుమ్మలకు గుర్తు చేసిన కల్యాణి
- కడుపేదరికంలో ఉండటంతో ఆదుకుంటామని హామీ
- విద్యార్హత ధ్రువపత్రాలు తీసుకోవాలని ఎంపీటీసీకి సూచన



హన్మంతరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి తుమ్మల

రఘునాథపాలెం, ఫిబ్రవరి6: చదువుల్లో మేటి అయిన ఆమె.. అనుకోని పరిస్థితుల్లో దుర్భర జీవితాన్ని గడుపుతోంది.. ఈ పరిస్థితిని స్వయంగా తెలుసుకున్న వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆమెను ఆదుకునుందుకు హామీ ఇచ్చారు. ఇటీవల పలు అనారోగ్య కారణాలు మరియు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పరామర్శించారు. మంగళవారం వీ వెంకటాయ పాలేంలోని మల్లేల హన్మంతరావు, చంద్ర సత్యం, మందా వెంకన్న, కిరణ్ కుటుంబ సభ్యులను మంత్రి తుమ్మల పరామర్శించారు. రోడ్డుప్రమాదంలో మరణించిన హనుమంతరావు చిత్రపటానికి మంత్రి నివాళులు అర్పిస్తుండగా హనుమంతరావు భార్య కల్యాణి తన చిన్న నాటి జ్ఞాపకాలను మంత్రితో పంచుకున్నారు. తాను 2013లో కూసుమంచిలో ఇంటర్ ప్రథమస్థానంలో వచ్చినందుకు పాలేరు ఎమ్మెల్యేగా తనకు రూ.500 బహుమతి ఇచ్చారని గుర్తు చేశారు. తర్వాత డిగ్రీ మంచి మార్కులతో పూర్తి చేశానని కల్యాణి తెలిపింది. దీంతో స్పందించిన తుమ్మల ఆమె ప్రతిభను మెచ్చుకున్నారు. ఆమె దీనస్థితిని గుర్తించారు. ప్రభుత్వం నుంచి ఆదుకుంటామని కల్యాణికి హామీ ఇచ్చారు. విద్యార్హత పత్రాలను తీసుకొని ఇవ్వాలని ఎంపీటీసీ హనుమంతరావుకు మంత్రి సూచించారు.

పాఠకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి

ఖమ్మంఖానాపురంహవేలి: నగరంలోని జిల్లా గ్రంథాలయ పాత భవనం కూలి పోవటంతో పాఠకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం నగరంలోని జిల్లా గ్రంథాలయ పాతభవనం కూలిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ స్థలం గ్రంథాలయానికి సరిపోతుందా, లేక మరో ప్రాంతంలో ఏర్పాటు చేయాలా అని కార్యదర్శి మంజువాణిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కమర్తపు మురళి, చావా నారాయణరావు, ముస్తాఫా పాల్గొన్నారు.

తుమ్మలను కలిసిన ఉపాధ్యాయ సంఘాల నేతలు

మంగళవారం జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. సమష్టిగా పనిచేసి పాఠశాల విద్యకు పూర్వ వైభవం తీసుకురావాలని తుమ్మల సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, గెజిటెడ్ హెడ్ మాస్టర్ అసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరస్వామి, నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు రంగనాథ్ పాల్గొన్నారు.

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం



తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి6: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ దిష్టిబొమ్మను సత్తుపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం దగ్ధం చేశారు. రింగ్ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించిన అనంతరం కల్లూరు ఏసీపీ కార్యాలయం వద్దకు చేరుకుని పట్టణ సీఐ టీ.కిరణ్‌కు బాల్కసుమన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గాదె చెన్నారావు, ఉడతనేని అప్పారావు, శివా వేణు, మందపాటి ముత్తారెడ్డి పాల్గొన్నారు.

బాల్కాసుమన్‌పై ఫిర్యాదు

తల్లాడ: మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారంరాత్రి తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ బి.కొండల్‌రావుకు ఫిర్యాదు సమర్పించారు.

నోరు అదుపులో పెట్టుకో..

కామేపల్లి: బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం, చెప్పులు చూపించడం సరైన పద్ధతి కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి తీవ్రంగా ఖండించారు. కామేపల్లిలో మంగళవారం విలేకరలు సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వాని అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యే పదవిలో వేల కోట్లు సంపాదించి, బలుపు చేష్టలతో మాట్లాడం సరికాదన్నారు. అనుచిత వ్యాఖ్యలను బేషరతుగా వెనిక్క తీసకోకపోతే మా కాంగ్రెస్ కార్యకర్తలు బయట తిరగన్విరని హెచ్చరించారు.

పంచాయతీ విధులు సమర్థంగా నిర్వర్తించాలి

- కలెక్టర్ గౌతమ్



మెడికల్ బోర్డు సభ్యులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ఖమ్మంకలెక్టరేట్, ఫిబ్రవరి6: గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వీపీ గౌతమ్ దిశానిర్ధేశం చేశారు. నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రత్యేక అధికారులు విధులను కట్టుదిట్టంగా చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులకు, పంచాయతీల విధులు, నూతన పంచాయతీ రాజ్ చట్టం, తదితర అంశాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామాలలో సుపరిపాలన అందించే అవకాశం మనకు లభించిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపు, అభివృద్ధి పనులు, తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక అధికారులు ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సైతం ప్రత్యేక అధికారుల పాలనలో స్పష్టమైన మార్పు కనిపించాలని, చిరకాలం ప్రజలు గుర్తుంచుకొనేలా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జెడ్పి సీఈవో వింజం వెంకట అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, డిఆర్డీవో విద్యాచందన, డివిజనల్ పంచాయతీ అధికారులు ప్రభాకర్, పుల్లారావు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఇన్వాలిడేషన్‌పై బోర్డు సభ్యులతో సమీక్ష

మెడికల్ ఇన్వాలిడేషన్‌పై పదవీ విరమణకు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మెడికల్ ఇన్వాలిడేషన్ కేసులను పరిశీలించారు. వైద్య శాఖ నుంచి ఇద్దరు, రెవిన్యూశాఖ నుంచి ఒకరికి సంబంధించి దరఖాస్తులు పరిశీలించారు. అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మెడికల్ ఇన్వాలిడేషన్ కేసులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రాములు నాయక్, డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో అరుణ, మెడికల్ బోర్డ్ వైద్యాధికారులు ఉన్నారు.

పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ గడువు పొడిగింపు

ఖమ్మంఖానాపురంహవేలి, ఫిబ్రవరి6: జిల్లాలోని మైనారిటీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు 2023-24 విద్యాసంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ గడువును మార్చి 31వరకు పొడిగించారని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి ఏంఏ మహమూదీ తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్లో ఫ్రెష్, రెన్యువల్ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని తెలిపారు.

21 వరకు ఓపెన్ స్కూల్ ఫీజు చెల్లించాలి

ఖమ్మంఖానాపురంహవేలి, ఫిబ్రవరి6: ఓపెన్ స్కూల్ పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు ఈనెల 21 వరకు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పాపారావు తెలిపారు. పదోతరగతి థియరి, ప్రాక్టికల్స్ సబ్జెక్టులకు రూ.వంద, ఇంటర్మీడియట్ థియరి, ప్రాక్టికల్స్‌కు రూ. 150 ఫీజును ఈ గడువులోపు చెల్లించాలని తెలిపారు.

దుస్తుల పంపిణీ

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 6: మండలంలోని కొత్తపాలెం, రేమిడిచర్లలో షేర్ దివిజన్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మెట్రోపాలిటన్ చర్చ్ క్రైస్తవ సంఘంలోని మంగళవారం ఆహార సమగ్రి కిట్లను, దుస్తులు పంపిణీ చేశారు. రెండు గ్రామల్లో సువూరు 100మందికి అందించామని సేవాసంస్థ అధ్యక్షుడు పొదిల నారాయణ తెలిపారు.

అట్రాసిటీ కేసులో రిమాండ్

కామేపల్లి, ఫిబ్రవరి 6: మండల పరిధిలోని ఊట్కూర్ గ్రామానికి చెందిన ఈసం మౌనిక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది.. ఈ సంఘటనలో భర్త గోపిక్రిష్ణ, అత్త మంగతాయరు, మామ నాగభూషణం, ఆడపడుచు ఝాన్సీలపై అదనపు కట్నం, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో నలుగురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఖమ్మంరూరల్ ఏసీపీ బాస్వారెడ్డి, సీఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐ ప్రవీన్‌కుమార్ సమక్షంలో రిమాండ్‌కు తరలించారు.

ముత్యాలమ్మ గుడిలో చోరీ

ఖమ్మంక్రైం, ఫిబ్రవరి6: నగరంలోని ఖానాపురం ముత్యాలమ్మ అమ్మవారి గుడిలో సోమవారం చోరీ జరిగింది. గుడిలోనికి ప్రవేశించిన గుర్తుతెలియని దుండగులు సుమారు రూ.60వేల విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేశారు. దీంతో స్థానికుల ఫిర్యాదు మేరకు ఖానాపురంహవేలి పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖమ్మం పార్లమెంట్ గెలవాల్సిన అవసరం ఉంది

బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి

ఖమ్మంబైపాస్‌రోడ్డు,ఫిబ్రవరి6: ఖమ్మం పార్లమెంట్‌లో బీజేపీ గెలవాల్సిన అవసరం ఎంతనా ఉందని, బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరజై అన్నారు. నగరంలోని సీక్వెల్ రిసార్ట్సులో మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ ప్రవాస్‌యోజన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజలు మోదీని మరోసారి ప్రధానికి చూడాలనుకుంటున్నారన్నారు. దేశంలో గ్యారంటీ అంటే మోదీ గ్యారంటీ అని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దేశప్రజలు నమ్మే పరిస్థితి లేరన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి శ్రీకాంత్ నంబూరి రామ లింగేశ్వరరావు, కొత్తగూడెంజిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు

11న సూర్యాష్టకం పఠన పోటీలు

మధిర, ఫిబ్రవరి 6: రథసప్తమి పురస్కరించుకొని బ్రాహ్మణపరిషత్, సుమిత్రా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న ఆదివారం విద్యార్థులకు జిలాస్థాయిలో సూర్యాష్టకం పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పబ్బతి రామబ్రహ్మం, నిజాను పూడి సుబ్బారాజు తెలిపారు. జిల్లాలోని ప్రతీ పాఠశాల నుంచి ఒక్కో విభాగంలో ముగ్గురిని మాత్రమే అనుమతిస్తారు. సూర్యాష్టకంలోని 8శ్లోకాలు చదవాల్సి ఉంటుంది. సూర్యాష్టకం జీరాక్స్‌ప్రతి, ఇతర వివరాలు కావాల్సిన వారు 9440466522లో సంప్రదించాల్సిందిగా సూచించారు.

ఈత పోటీల్లో డీఆర్ఎస్ విద్యార్థి ప్రతిభ

ఖమ్మం స్పోర్ట్స్, ఫిబ్రవరి 6: ఈనెల 4న విజయవాడలో జరిగిన క్రిష్ణా రివర్ స్విమ్మింగ్ పోటీలలో నగరంలోని డిఆర్ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థి టి. రాఘవేందర్ రజత పతకం సాధించాడు. 1.5 కిలోమీటర్ల పోటీలో తృతీయస్థానం నిలిచాడు. కళాశాల చైర్మన్ మోహన్‌రెడ్డి, డైరెక్టర్ శోభ, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, వెంకటక్రిష్ణ, వరప్రసాద్ అభినందించారు.

కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

ఖమ్మంచర్చికాంపౌండ్,ఫిబ్రవరి6: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి తక్కువ నిదులు కేటాయించారని బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద జరిగిన మహాధర్నాలో పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి కుర్చీలు వితరణ

కొణిజర్ల,ఫిబ్రవరి6: మండల కేంద్రమైన కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 25 కుర్చీలను వితరణ చేశారు. తమ ట్రస్ట్ ద్వారా వీలైనన్ని సేవలను అందిస్తున్నామని చైర్మన్ పరిశ పుల్లయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో మధుసూనద్‌రావు, పవన్‌కుమార్, స్టాప్‌నర్సు పద్మ, మల్లిఖార్జునరావు, రిజ్వాన, వరమ్మ, సుగుణ, రమణ, గీత, రాధాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేనికి వైరా నాయకుల పరామర్శ

కొణిజర్ల, ఫిబ్రవరి6: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్వగ్రామం తెల్దారుపల్లి గ్రామానికి వచ్చారు.. ఈ నేపథ్యంలో మంగళవారం కొణిజర్ల మండల, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్య వీరభద్రం, అన్నారపు వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కోరారు.

ఎన్‌సీసీ క్యాడెట్‌కు అభినందన

ఖమ్మం స్పోర్ట్స్, ఫిబ్రవరి6:ఈనెల 26న ఢిల్లీలో గణతంత్ర దినోత్సవంలో భాగంగా జరిగిన కవాతులో పాల్గొన్న నగరంలోని గోర్కీ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని, ఎన్‌సీసీ క్యాడెట్ గరిడేపల్లి సాహితిని మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ గోర్కీ, 11 ఎన్‌సీసీ బెటాలియన్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్‌యాదవ్ అభినందించారు.

రైల్వే గేటు వద్దనే అండర్ బ్రిడ్జి నిర్మించాలి

మధిరటౌన్,ఫిబ్రవరి: మధిరలోని పాత రైల్వే గేటు వద్దనే రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ డేవిడ్ కరుణాకర్‌కు వినతిపత్రం అందించారు. రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కారణంగా లడక బజార్‌తో పాటు 17,18,21వ వార్డుల్లో అనేకమంది ఇళ్లు కోల్పోతారన్నారు. ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకొని పాతరైల్వే గేటు వద్ద రోడ్డు వెడల్పు ఉందని అక్కడే నిర్మించాలని విన్నవించారు.

ఎక్సైజ్ వాహనాల వేలం..రూ.4లక్షల ఆదాయం

కారేపల్లి, ఫిబ్రవరి6: వివిధ కేసుల్లో పట్టుబడిన 9ద్విచక్ర వాహనాలకు మంగళవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులు వేలం నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వేణుగోపాలరెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోటీపడి వేలంలో పాల్గొన్నారు. దీంతో ప్రభుత్వానికి రూ.4లక్షలకు పైగా ఆదాయం సమకూరింది.

అంగన్‌వాడీ కేంద్రానికి బీరువా అందజేత

కారేపల్లి, ఫిబ్రవరి6: మండలపరిధిలోని గాదేపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి ఆ గ్రామ రిటైర్డ్ హెచ్ఎం సీతామహాలక్ష్మీ బీరువాను వితరణగా అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ల ఎస్‌కె మహిబూబి, జి రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

కులగణనతో నెరవేరనున్న ఆకాంక్షలు

బోనకల్,ఫిబ్రవరి6: బీసీ కులగణన చేపట్టడానికి క్యాబినేట్ ఆమోదించడంతో అట్టడుగు వర్గాల ఆకాంక్షలు నెరవేరతాయని రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ తమ్మారపుబ్రహ్మయ్య తెలిపారు. బోనకల్‌లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీ ఉప కులాలు కుల గణనకు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

ఆళ్లపాడులో నేత్ర వైద్య శిబిరం విజయవంతం

బోనకల్,ఫిబ్రవరి6: మండలంలోని ఆళ్లపాడులో మంగళవారం మీనాక్షి నేత్రవైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైంది. వైద్యులు శ్రీధర్‌గౌడ్ సిబ్బందితో కలిసి ఆళ్లపాడు, గోవిందాపురం(ఎ) గ్రామాల్లో 25 మందికి ఆపరేషన్లు అవసరమని సూచించారు. 40 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందుల పాపారావు, బుంగా రాములు, తోటకూర వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

ఖమ్మం ఖానాపురంహవేలి,ఫిబ్రవరి6: నగరంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీని మంగళవారం ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటయ్య ఆధ్వర్యంలో ఎనుకున్నారు. స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షుడు చాగంటి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా వి.హరీష్, ఉపాధ్యక్షుడిగా గణేష్, సమైక్య, ప్రధాన కార్యదర్శిగా డి. కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవేందర్, కోఆర్డినేటర్‌గా బలరాం, అధికార ప్రతినిధి కరుణాకర్, జాయింట్ సెక్రెటరీగా సుల్తాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పూలే జీవితచరిత్రపై వ్యాసరచన పోటీలు

ఖమ్మంచర్చికాంపౌండ్, ఫిబ్రవరి6: సావిత్రిబాయి మహిళ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని పీజీ కాలేజీలో సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రవికుమార్, శాంతినగర్ జూనియర్ కళాశాల కెమిస్ట్రీ లెక్చరర్ కె.విజయలక్ష్మి హాజరయ్యారు.

సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

తల్లాడ, ఫిబ్రవరి 6: రైతులకు తెలియకుండానే వారి ఖాతాల నుంచి డబ్బును స్వాహా చేసిన సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మండల కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. డబ్బులు చెల్లించాలని నోటీసులు పంపిస్తున్నారని పేర్కొన్నారు. విచారణ జరిపించి బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కాపా అప్పయ్య, కాపా రామారావు, కాపాసుధాకర్,శ్రీనివాసరావు,కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

గృహజ్యోతికి ఆధార్, రేషన్ నంబర్ల సేకరణ ప్రారంభం



మధిరలో మాట్లాడుతున్న డీఈ కృష్ణ

సత్తుపల్లిరూరల్: విద్యుత్ వినియోగదారుల ఆధార్, రేషన్ కార్డు నంబర్ల సేకరణ మంగళవారం నుంచి ప్రారంభించారు. విద్యుత్ బిల్‌రీడింగ్‌ను స్పాట్ బిల్లర్లు తీసేక్రమంలో వినియోగదారులు సహకరించి నంబర్లను ఇవ్వాలని డీఈఈ రాములు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ ప్రసాద్, ఏఈలు శరత్‌బాబు, అంకారావు, సుజాత, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

మధిర, ఫిబ్రవరి6: కరెంట్ మీటర్ రీడింగ్‌తోపాటు ఆధార్‌కార్డు, రేషన్ కార్డుల వివరాలను నమోదుచేసి అనుసంధానం చేయాలని ట్రాన్స్‌కో డీఈ ఎన్ కృష్ణ సూచించారు. మంగళవారం మధిర సబ్ డివిజన్ కార్యాలయంలో మధిర, ఎర్రుపాలెం మండలాల కరెంట్ మీటర్ రీడర్స్ సమావేశంలో మాట్లాడారు. దీనిపై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో మధిర ఏడీఈ అనురాధ, ఏఏవో శివాని, పట్టణ ఏఈ అనిల్ కుమార్, రూరల్ ఏఈ నాగేశ్వరరావు, సబ్ ఇంజనీర్స్, కరెంట్ మీటర్‌రీడర్స్ పాల్గొన్నారు.

గృహజ్యోతి కోసం వినియోగదారులు సహకరించాలి

ఖమ్మంరూరల్: మీటరు రీడింగ్ తీసే సమయంలో వినియోగదారులు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు నంబర్లను కరెంటు సర్వీస్ నంబర్‌కు అనుసంధానం చేయించాలని ఏదులాపురం సబ్‌స్టేషన్ ఏఈ క్రాంతి సింహ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే కొంతమంది ఇళ్లలో రీడింగ్ తీసి ఉంటే ఈనెల 12తరువాత మరోసారి వివరాలు సేకరిస్తారని తెలిపారు.

విద్యుత్ సిబ్బందికి వివరాలు తెలపండి

నేలకొండపల్లి: విద్యుత్ వినియోగదారులు తమ వివరాలను విద్యుత్ బిల్లుల రీడింగ్ తీయటానికి వచ్చే సిబ్బందికి తెలపాలని ఏఈఈ ఆపరేషన్స్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి ఇంటి వద్దకు మీటర్ రీడింగ్ తీయటానికి వచ్చే స్పాట్ బిల్లర్‌కు, రేషన్ కార్డు నెంబరు, ఆధార్‌కార్డు నెంబరు, మొబైల్ నెంబరు తప్పనిసరిగా చూపించాలన్నారు. ఇంటి వద్ద అందుబాటులో లేనివారు వివరాలు రాసి మీటరు వద్ద ఉంచితే బిల్లర్ చూసి నోట్ చేసుకుంటాడని ఏఈఈ రామారావు చెప్పారు.

మీటర్ బిల్లు రీడర్స్‌పై అదనపు భారం

- ప్రక్రియ ఆలస్యం అయ్యే అవకాశం
- అదనపు వేతనం ప్రకటించాలని వేడుకోలు

తల్లాడ, ఫిబ్రవరి6: చాలిచాలని వేతనాలతో జీవనం గడుపుతున్న విద్యుత్ మీటర్ బిల్లు రీడర్స్‌పై అదనపు భారం పడింది. గృహజ్యోతి పథకం రీడర్స్‌కు శాపంగా మారింది. తల్లాడ ఈఆర్వో పరిధిలో సుమారు 45వేల విద్యుత్ సర్వీస్‌లు ఉన్నాయి. వీటికి సంబంధించి తొమ్మిదిమంది బిల్లు రీడర్స్ మాత్రమే ఉన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా విద్యుత్ వినియోగదారుల ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఫోన్‌నెంబర్ అనుసంధానం చేసే ప్రక్రియను కూడా వీరికి అప్పగించారు. అసలే పని వత్తిడితో సతమతమవుతున్న తమకు ఇవి మరో భారంగా మారిందని మీటర్ రీడర్లు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ వారు ఇచ్చిన గడువు లోపే సర్వీస్‌లను రీడింగ్ తీయాల్సి ఉండగా ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంతో అధిక సమయం పట్టే అవకాశముంది. ఈ పథకానికి సంబంధించిన ప్రక్రియకు మీటర్ రీడర్లకు ఎటువంటి అదనపు వేతనం కూడా ప్రకటించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా ఈ వృత్తిలో కొనసాగుతున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదరణ లభించకపోవడంతో తమను పట్టించుకొనే నాథుడే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహజ్యోతి వల్ల ఒక్కో సర్వీస్‌కు కనీసం 20నిమిషాల సమయం పట్టే అవకాశముందని తమకు కేటాయించిన సర్వీస్‌ల వివరాలు నెలరోజులైనా పూర్తయ్యే అవకాశం లేదని వారు చెబుతున్నారు.

పదిలో పది జీపీఏ సాధించాలి

సత్తుపల్లి ఆర్టీవో వెంకట పుల్లయ్య



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్టీవో పుల్లయ్య

సత్తుపల్లి, ఫిబ్రవరి6: పదోతరగతిలో 10/10 జీపీఏ సాధించాలని సత్తుపల్లి మోటారు వాహనాల అధికారి సంగం వెంకటపుల్లయ్య ఆకాంక్షించారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా స్థానిక జడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సు లో మాట్లాడారు. విద్యార్థులు కూర్చునేందుకు పరదాలను ఉచితంగా అందజేశారు. 10/10గ్రేడ్‌లు సాధించిన వారికి ఒక్కొక్కరికి రూ.5వేలు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్ఎం పూరేటి యాకోబు, ఉపాధ్యాయులు రామ్మోహన్‌రావు, శరత్, రహీం, సోమయ్య, రవీంద్రరెడ్డి, విమల, పద్మజ, రమాదేవి, ప్రశాంతి, చూడామణి, వీనస్‌బాబు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

కొణిజర్ల,ఫిబ్రవరి6: చదువుకు పేదరికం అడ్డురాదని, చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైరా న్యూలిటిల్ ఫ్లవర్ సంస్థల అధినేత పోతినేని భూమేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని పల్లిపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువు తున్న విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు రూ.15వేలు పాఠశాల హెచ్ఎం సుజాతకు మంగళ వారం అందజేశారు. తల్లిదండ్రులు లేనిని పిల్లలను తమ లక్ష్మీదేవి ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామని చెప్పారు.